# మన క్రాంతి

KR TV

ఇది వాస్తవ పత్రిక...






Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :134 | సోమవారం 14 ఏప్రిల్ 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-


## ఎంత స్పీడ్‌గా కాంగ్రెస్ పార్టీ గెలిచిందో.. అంతే స్పీడ్‌గా ఓడింది - హరీశ్‌రావు


2 లో

రాష్ట్రంలో ఎంత స్పీడ్‌గా కాంగ్రెస్ పార్టీ గెలిచిందో.. అంతే స్పీడ్‌గా ఓడిపోయిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కీలక వ్యాఖ్యలు చేశారు. గజ్వేల్ పట్టణంలోని శోభా గార్డెన్‌లో బీఆర్ఎస్ నాయకులతో మాజీ మంత్రి హరీశ్‌రావు సమావేశమై బీఆర్ఎస్ రజతోత్సవ సభపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో పెద్ద మీటింగ్‌లు పెట్టలేదు ఎలక్షన్లలో తప్ప. ఇప్పుడు పెట్టే ఈ మీటింగ్ ప్రతిష్టాత్మకమైనది. ప్రతి నియోజకవర్గం నుండి కార్యకర్తలు స్వచ్ఛందంగా వస్తామని అంటున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా నుండి లక్ష మంది హాజరు కావాలి అని హరీశ్ రావు పిలుపునిచ్చారు.

## ధర్మరాజుగా ఉండాల్సిన జానారెడ్డి ధృతరాష్ట్రుడిగా మారారు..

- పదవి అడుక్కునే పరిస్థితిలో నేను లేను
- ఖమ్మంలో 9 మంది గేలిస్తే 3 మంత్రి పదవులు..
- నల్లగొండలో 11 స్థానాలు గెలుస్తే మంత్రి పదవులు రెండేనా
- అధిష్టానం నాకు ఇచ్చిన హామీ అమలు చేయాల్సిందే
- ధర్మరాజుగా ఉండాల్సిన జానారెడ్డి ధృతరాష్ట్రుడిగా మారారు
- నాకు చాలా బాధగా ఉంది- రాజగోపాల్ రెడ్డి

రాజగోపాల్ రెడ్డి


2 లో

## నేను పవన్ అభిమానినే.. కవిత వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనం: ఎంపీ అర్వింద్


2 లో

## అత్యంత నిరుపేదలు,అర్హులకే ఇళ్లు కేటాయించాలి..

- ఇందిరమ్మ కమిటీల అనుమతితోనే లబ్ధిదారుల ఎంపిక
- అర్హుల జాబితాను మండల అధికారుల బృందం తనిఖీ చేయాలి
- ఇందిరమ్మ ఇళ్ల సమీక్షలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి



అత్యంత నిరుపేదలు, అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు దక్కాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇళ్లపై తన నివాసంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. గ్రామ స్థాయిలో లబ్ధిదారుల ఎంపికలో ఇందిరమ్మ కమిటీలు జాగ్రత్త వహించాలని.. అర్హులనే ఎంపిక చేయాలని సీఎం అన్నారు. ఇందిరమ్మ కమిటీ తయారు చేసిన జాబితాను మండల అధికారులతో కూడిన (తహశీల్దార్, ఎంపీడీవో, ఇంజినీర్) బృందం క్షేత్ర స్థాయికి వెళ్లి తనిఖీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎవరైనా అనర్హులకు ఇల్లు దక్కినట్లయితే తక్షణమే దానిని ఇందిరమ్మ కమిటీకి తెలియజేసి ఆ స్థానంలో మరో అర్హునికి ఇల్లు మంజూరు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఎవరైనా దందాలు చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు. అనర్హులు ఎవరైనా ఇల్లు దక్కించుకొని నిర్మించుకుంటే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం పాటు వారు పొందిన మొత్తాన్ని వసూలు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుకు మంజూరైన ఇంటికి అతని సౌలభ్యం ఆధారంగా అదనంగా 50 శాతం మేర నిర్మించుకునే అవకాశం కల్పించాలని సీఎం అన్నారు. లబ్ధిదారుకు ఆర్థికపరమైన ఊరట లభించేందుకుగానూ సిమెంట్, స్టీల్ తక్కువ ధరలకు అందేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. సమీక్షలో రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం జాయింట్ సెక్రటరీ సంగీత సత్యనారాయణ, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మోసగాడిని నమ్మినందుకు తెలంగాణ ఆగమైంది

– కేటీఆర్


2 లో

తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డి లాంటి మోసపూరిత నేతను నమ్మిన ఫలితంగా తీవ్రంగా మోసపోయారని, రాష్ట్రానికి చివరికి చేతిలో మిగిలింది చిప్పే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మల్కాజిగిరిలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

రేవంత్ రెడ్డి చెప్పిన అవాస్తవ వాగ్దానాలు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అసంబద్ధ హామీల వలన ప్రజల జీవితాలు సంక్షోభంలో పడినట్టు పేర్కొన్నారు. “ఒక్కసారి మోసపోతే అది మోసగాడి తప్పు, కానీ పదేపదే మోసపోతే అది మన తప్పవుతుంది. కాబట్టి ఈసారి ఎలాంటి ఎన్నిక వచ్చినా కాంగ్రెస్‌ను తిప్పికొట్టాలి” అని ప్రజలను హెచ్చరించారు.


## వెనకడుగు వేసే ప్రసక్తే లేదు.. డిప్యూటీ సీఎం భట్టి ప్రకటన


2 లో

కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల పట్ల నిబద్ధత ఉన్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఆయన ఖమ్మం జిల్లా మధిరలో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ మీడియాతో మాట్లాడారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ సన్న బియ్యం ఇస్తాం అంటూ కాలయాపన చేసింది కానీ.. ఏనాడూ ముందడుగు వేయలేదని విమర్శించారు. కానీ తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోనే అమలు చేసినట్లు తెలిపారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో తాము ఎట్టి పరిస్థితుల్లో వెనకడుగు వేయబోమని ప్రకటించారు. ఇతర రాష్ట్రాలు తెలంగాణ సంక్షేమ మోడల్ ను ఆసక్తిగా చూస్తున్నాయని అన్నారు.

## నేటిమాట

“మన ఉద్దేశ్యం ఎంత పవిత్రమైనదైనా, దాన్ని సాధించడానికి మార్గం కూడా పవిత్రమైనదే కావాలి.”



- భగత్ సింగ్

## కాళ్లు, చేతులు నరికేస్తా

### వైసీపీ నేతలకు కేంద్రమంత్రి స్ట్రాంగ్ వార్నింగ్


2 లో

కూటమి నేతలను నరుకుతానంటూ మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. గుంటూరు ఇవతల వాళ్లను ఇంట్లో నుంచి లాగి కొడతానని, గుంటూరు అవతలి వాళ్లను సరికిపారేస్తామంటూ కారుమూరి హెచ్చరించారు. అయితే కారుమూరి చేసిన ఈ వ్యాఖ్యలపై పలువురు టీడీపీ నేతలు గుంటూరు నగరంపాలెం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బీజేపీ పాలకులు రాజ్యాంగాన్ని అవమానిస్తున్నరు

### తుమ్మల నాగేశ్వరరావు


2 లో

కేంద్రంలో బీజేపీ పాలకులు రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలం జింకలతండాలో శనివారం నిర్వహించిన ‘జై బాపు, జై భీమ్, జై సంవిధాన్’ కార్యక్రమంలో ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు.

## కేసీఆర్‌పై కోపంతో అంబేద్కర్‌ను అవమానించొద్దు

: కవిత


2 లో

హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని 125 అడుగుల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం నివాళు లర్పించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. సోమవారం బీఆర్ అంబేద్కర్ జయంతి నేపథ్యంలో స్వయంగా ముఖ్యమంత్రే ముందుకు వచ్చి కేబినెట్ మంత్రులతో సహా అంబేద్కర్ స్మృతి వనాన్ని సందర్శించి, ఆ మహనీయునికి నివాళులర్పించాలని సూచించారు.

# మోసగాడిని నమ్మినందుకు తెలంగాణ ఆగమైంది : కేటీఆర్

తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డి లాంటి మోసపూరిత నేతను నమ్మిన ఫలితంగా తీవ్రంగా మోసపోయారని, రాష్ట్రానికి చివరికి చేతిలో మిగిలింది చిప్పే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మల్కాజిగిరిలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

రేవంత్ రెడ్డి చెప్పిన అవాస్తవ వాగ్దానాలు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అసంబద్ధ హామీల వలన ప్రజల జీవితాలు సంక్షోభంలో పడినట్లు పేర్కొన్నారు. "ఒక్కసారి మోసపోతే అది మోసగాడి తప్పు, కానీ పదేపదే మోసపోతే అది మన తప్పవుతుంది. కాబట్టి ఈసారి ఎలాంటి ఎన్నిక వచ్చినా కాంగ్రెస్‌ను తిప్పికొట్టాలి" అని ప్రజలను హెచ్చరించారు.
జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పండి. "ఒకే తప్పును మళ్లీ చేయొద్దు. జీహెచ్ఎంసీతో పాటు రానున్న అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్‌ను తిరస్కరించండి" అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రం మొత్తం దారుణంగా వెనుకబడుతున్నా, ఒక్క రేవంత్ రెడ్డియే ఆనందంగా ఉన్నట్టు కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. "రేవంత్ పాలన వలన మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలే అసంతృప్తిగా ఉన్నారు. ఇక ప్రజల పరిస్థితి చెప్పనవసరం లేదు. ఇది వాళ్ల విఫల పాలన ఫలితమే" అని అన్నారు.
మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ప్రజల మధ్య తిరుగుతూ సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేస్తారని కేటీఆర్ ప్రశంసించారు. "డంపింగ్ యార్డ్ వంటి కీలక సమస్యలపై పోరాడుతున్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై నిరసన వ్యక్తం చేస్తున్నారు. మంచి నాయకుడిని గెలిపిస్తే, మంచి మార్పు సాధ్యమవుతుందని ఆయన నిరూపించారన్నారు.
కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉంది..
ఎన్నిక ఏదైనా, సందర్భం ఏదైనా – ఈసారి ప్రజలు కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ఆత్మ, తెలంగాణ స్వభిమానం కాపాడాలంటే, భరోసా నలుగురికీ కలిగించగల పార్టీ ఒక్కటే ఉంది – అది బీఆర్ఎస్ అని కేటీఆర్ పేర్కొన్నారు. సిల్వర్ జూబ్లీ ఉత్సవాల విజయవంతానికి కేటీఆర్ పిలుపునిచ్చారు. "ఈ నెల 27న పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుందాం. ఒక పార్టీగా 25 సంవత్సరాల ప్రయాణం ఎలాంటి మైలురాయో ప్రతి కార్యకర్తకు అర్థమవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో ఇది రెండవ ఘనత సాధించిన పార్టీగా మన గర్వం" అని కేటీఆర్ తెలిపారు. కేటీఆర్ సభకు ముందు భారీ ర్యాలీ నిర్వహించి కార్యకర్తలు స్వాగతం పలికారు. కాంగ్రెస్, బీజేపీలకు చెందిన పలువురు నేతలు కేటీఆర్ సమక్షంలో భారత రాష్ట్ర సమితిలో చేరారు.

# వెనకడుగు వేసే ప్రసక్తే లేదు.. డిప్యూటీ సీఎం భట్టి ప్రకటన

కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల పట్ల నిబద్ధత ఉన్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఆయన ఖమ్మం జిల్లా మధిరలో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ మీడియాతో మాట్లాడారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ సన్న బియ్యం ఇస్తాం అంటూ కాలయాపన చేసింది కానీ.. ఏనాడూ ముందడుగు వేయలేదని విమర్శించారు. కానీ తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోనే అమలు చేసినట్లు తెలిపారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో తాము ఎట్టి పరిస్థితుల్లో వెనకడుగు వేయబోమని ప్రకటించారు. ఇతర రాష్ట్రాలు తెలంగాణ సంక్షేమ మోడల్ ను ఆసక్తిగా చూస్తున్నాయని అన్నారు.

రైతులకు రూ.2670 కోట్లు వడ్లకు బోనస్‌గా చెల్లించినట్లు తెలిపారు. అన్నదాతలకు రుణమాఫీ, రైతు భరోసా సొమ్ము చెల్లించినట్లు చెప్పారు. ఏడాదిన్నరలోనే యువతకు 50 వేల ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రూ.9 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభించామని అన్నారు. రాష్ట్రంలోని 90 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని అన్నారు. కేవలం సన్నబియ్యం కోసమే ప్రభుత్వం రూ.13,523 కోట్లు ఖర్చు చేస్తోందని అన్నారు. ప్రజలంతా సన్నబియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# కాళ్లు, చేతులు నరికేస్తా: వైసీపీ నేతలకు కేంద్రమంత్రి స్ట్రాంగ్ వార్నింగ్

కూటమి నేతలను నరుకుతానంటూ మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. గుంటూరు ఇవతల వాళ్లను ఇంట్లో నుంచి లాగి కొడతానని, గుంటూరు అవతలి వాళ్లను సరికిపారేస్తామంటూ కారుమూరి హెచ్చరించారు. అయితే కారుమూరి చేసిన ఈ వ్యాఖ్యలపై పలువురు టీడీపీ నేతలు గుంటూరు నగరంపాలెం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అయితే కారుమూరి చేసిన వ్యాఖ్యలపై తాజాగా కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పాలకొల్లులో కూటమి నేతలు నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నా ఆయన కారుమూరికి దీటుగా స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. కూటమి నేతల జోలికొస్తే కాళ్లు, చేతులు నరికేస్తానని హెచ్చరించారు. అవినీతి కేసులో కారుమూరి జైలుకు వెళ్లడం ఖాయమని చెప్పారు. టీడీఆర్ కుంభకోణంలో కారుమూరి చిప్పకూడు తినడం ఖాయమని వ్యాఖ్యానించారు. వైసీపీ మందను ప్రజలు ఇంటికి తోలేశారని, అయినా బుద్ధి రాలేదని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ విమర్శించారు.

# బీజేపీ పాలకులు రాజ్యాంగాన్ని అవమానిస్తున్నరు : తుమ్మల నాగేశ్వరరావు

కేంద్రంలో బీజేపీ పాలకులు రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలం జింకలతండాలో శనివారం నిర్వహించిన 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' కార్యక్రమంలో ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు.

బీజేపీ పాలకులు ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్నారన్నారు. అప్రజాస్వామిక విధానాలను అవలంభిస్తూ, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. అప్రజాస్వామిక పాలన సాగిస్తున్న బీజేపీ విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.
మౌలిక వసతుల కల్పనకు కృషి
ఖమ్మం నగరంలోని దొరన్న కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎంపీ రఘురాంరెడ్డితో కలిసి ఖమ్మం నగరంలో ఆయన పర్యటించారు. ప్రకాశ్?నగర్ లో ఏర్పాటు చేసిన కోల్డ్ స్టోరేజ్ ని ప్రారంభించారు. 58వ డివిజన్ దొరన్న కాలనీలో రూ.కోటితో చేపట్టిన సీసీ రోడ్డు, స్మార్ట్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దొరన్న కాలనీలో కావాల్సిన మేరకు పెండింగ్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేస్తామని తెలిపారు.
మొదటి విడతలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పారు. ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ గత 16 నెలలుగానే ఖమ్మం నగరం అభివృద్ధిలో పరుగులు పెడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పూనుకొల్లు నీరజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, కార్పొరేటర్ దొరేపల్లి శ్వేత, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ షఫీ ఉల్లా, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంత స్పీడ్‌గా కాంగ్రెస్ పార్టీ గెలిచిందో.. అంతే స్పీడ్‌గా ఓడింది.. హరీశ్‌రావు కీలక వ్యాఖ్యలు

రాష్ట్రంలో ఎంత స్పీడ్‌గా కాంగ్రెస్ పార్టీ గెలిచిందో.. అంతే స్పీడ్‌గా ఓడిపోయిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కీలక వ్యాఖ్యలు చేశారు. గజ్వేల్ పట్టణంలోని శోభా గార్డెన్‌లో బీఆర్ఎస్ నాయకులతో మాజీ మంత్రి హరీశ్‌రావు సమావేశమై బీఆర్ఎస్ రజతోత్సవ సభపై దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో పెద్ద మీటింగ్‌లు పెట్టలేదు ఎలక్షన్లలో తప్ప. ఇప్పుడు పెట్టే ఈ మీటింగ్ ప్రతిష్టాత్మకమైనది. ప్రతి నియోజకవర్గం నుండి కార్యకర్తలు స్వచ్ఛందంగా వస్తామని అంటున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా నుండి లక్ష మంది హాజరు కావాలి అని హరీశ్ రావు పిలుపునిచ్చారు.
రేవంత్ రెడ్డి పాలనలో వ్యాపారాలు పూర్తిగా నడవడం లేదు. ఏ వ్యాపారిని అడిగినా వ్యాపారం లేదు అంటున్నారు. రేవంత్ పాలనపట్ల ప్రజలు విసిగిపోయారు. ఒక మండలంలో చూస్తే 5,100 మందికి రుణమాఫీ అయితే 7,300 మందికి రుణ మాఫీ కాలేదు. గజ్వేల్‌లో ప్రతి కులానికి ఏదో విధంగా బీఆర్ఎస్ పాలనలో న్యాయం చేశామని హరీశ్‌రావు గుర్తు చేశారు.
లోకల్ బాడీ ఎన్నికలలో బీఆర్ఎస్‌కు లాభం అవుతుంది. నాయకులు సమావేశానికి కార్లలో కాకుండా కార్యకర్తలతో బస్సులో రావాలి. సభకు వచ్చిన కార్యకర్తలను ఇంటికి చేర్చే వరకు నాయకులు జాగ్రత్త తీసుకోవాలి. మహిళా నాయకులకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశాం. వచ్చిన ప్రతి కార్యకర్త సభకు హాజరుకావాల్సిందే. నాయకులు మండలాల వారీగా సమావేశం ఏర్పాటు చేసుకోవాలి. నాయకులు పనిచేస్తే లోకల్ బాడీ ఎన్నికల్లో మనమే గెలుస్తాం. గజ్వేల్ నియోజకవర్గంలో రెండు మున్సిపాలిటీలు గెలుస్తాం అని హరీశ్‌రావు ధీమా వ్యక్తం చేశారు.
బీఆర్ఎస్ పాలనలో ఇండ్లు, షాపులు కిరాయికి దొరికేవి కావు. ఇప్పుడు ఎక్కడ చూసినా టూ లెట్ బోర్డులు కనపడుతున్నాయి. దేవుడిపై ఒట్టు పెట్టి దేవుణ్ణే మోసం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి. అటు అసెంబ్లీలో ఇటు బయట ఎక్కడైనా అబద్ధాలు చెప్తాడు. యంగ్ ఇండియా స్కూల్ నా బ్రాండ్ అని రేవంత్ అన్నాడు. ఇచ్చిన హామీలు ఎగ్గొట్టుడు, అబద్ధాలు చెప్పుడు, చెట్లు నరకుడు ఇవి రేవంత్ రెడ్డి బ్రాండ్స్. చెట్లు పెట్టే వంతు కేసీఆర్‌ది అయితే చెట్లు నరకుడు రేవంత్ రెడ్డి వంతు. ఎకరాలకు ఎకరాలు చెట్లు నరికిస్తున్నాడు.
రైతులు చెట్లు నరికితే కేసులు పెడతారు. మరి 400 ఎకరాలలో చెట్లు నరికితే రేవంత్ రెడ్డిపై కేసు పెట్టరా. 170 కోట్ల లంచం ఇచ్చి అప్పులు తెచ్చింది రేవంత్ రెడ్డి. 400 ఎకరాల భూమి కుదవ పెట్టి 10 వేల కోట్ల రూపాయలు అప్పు తెచ్చారు. అడిగితే కుదవ పెట్టలేదు అంటున్నారు. సమాచార హక్కు చట్టం ప్రకారం అప్లికేషన్ పెట్టానని హరీశ్‌రావు తెలిపారు. రేవంత్ రెడ్డి వల్ల అధికారులు బలయ్యే పరిస్థితి వచ్చింది. జాకీలు పెట్టి లేపినా కాంగ్రెస్ పార్టీ లేచే పరిస్థితి లేదు. గ్రామాలలో సన్న బియ్యం ఇస్తున్నారు అందులో 40 శాతం నూకలే. నూకలు లేకుండా గురుకులాలకు ఏ విధంగా కేసీఆర్ సన్న బియ్యం ఇచ్చారో అదే విధంగా ఇవ్వండి. వడ్లు కొనమని అడిగితే నూకలు బుక్కండి అన్నది బిజెపి ప్రభుత్వం. నూకలు ఉన్న బియ్యం ప్రజలకు ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం. 14 వేల కోట్ల రూపాయల రైతు బంధు ఎగ్గొట్టి అసంపూర్తిగా రుణ మాఫీ చేసిండు. కేసీఆర్ ప్రభుత్వంలో కరోనా కాలంలో కూడా రైతు బంధు ఇచ్చాడు. కాంట్రాక్టర్ లకు బిల్లు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం. నేడు కాంట్రాక్టర్ లను ఇబ్బంది పెడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. సెక్రటేరియట్ లో కాంట్రాక్టర్లు ధర్నా చేస్తున్నారు. కష్టపడ్డ కార్యకర్తలను గెలిపించుకుందాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# నేను పవన్ అభిమానినే.. కవిత వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనం: ఎంపీ అర్వింద్

జనసేన అధినేత పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎం కావడం ఏపీ ప్రజల దురదృష్టమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పవన్ కల్యాణ్?పై కవిత చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఫైర్ అయ్యారు. కోట్లాది మంది అభిమానులు ఉన్న పవన్ కళ్యాణ్?పై కవిత వాఖ్యలు అహంకారానికి నిదర్శనమని విమర్శించారు.

నేను కూడా పవన్ కల్యాణ్ అభిమానినేనని.. ఆయన కెరీర్?ని త్యాగం చేసి ప్రజా సేవలోకి వచ్చారని కొనియాడారు. అధికారం కోల్పోయినా కేటీఆర్, కవితకు అహంకారం ఇంకా తగ్గలేదని దుయ్యబట్టారు. మేము జాతీయ వాదాన్ని మోస్తామని.. కవిత లాగా లిక్కర్ స్కామ్ సంచులు మొయ్యమని ఎద్దేవా చేశారు.

ఇక, కాంగ్రెస్ పార్టీపైన అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అంబేద్కర్ చావుకు కారణం కాంగ్రెస్ పార్టీనేని సెన్సేషనల్ ఎలిగేషన్స్ చేశారు. అంబేద్కర్?ను రాజకీయంగా, మానసికంగా హింసించిన పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. కానీ బీజేపీ అంబేద్కర్ ను ఎంతో గౌరవించిందని.. ఆయనకు భారతరత్న ఇవ్వటంతో పాటు అంబేద్కర్ జీవిత చరిత్రను పంచతీర్థ గా అభివృద్ధి చేసింది బీజేపీనేనని పేర్కొన్నారు.

# కేసీఆర్‌పై కోపంతో అంబేద్కర్‌ను అవమానించొద్దు..: కవిత

**మొదటి పేజీ తరువాయి**

125 అడుగుల ఎత్తయిన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయించిన కేసీఆర్.. ఆయన స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు తెలియజేసే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. కేసీఆర్ కోపంతో విశ్వమేధావి అయిన అంబేద్కర్‌ను అవమానించడం మంచిది కాదన్నారు.
ప్రపంచ దేశాలు అంబేద్కర్‌ను గౌరవిస్తున్నాయని, మన పరిపాలన కేంద్రమైన సెక్రటేరియట్ పక్కనే నిర్మించిన 125 అడుగుల విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం గౌరవించకపోవడం సముచితం కాదన్నారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి.. ఆయన పేరుతో నిర్మించిన సెక్రటేరియట్ కేంద్రంగా పాలన సాగిస్తూ కేసీఆర్‌పై అక్కసుతో రాజ్యాంగ నిర్మాతను గౌరవించక పోవడం మంచిది కాదని చెప్పారు. గతేడాది అంబేద్కర్ జయంతికి ముఖ్యమంత్రితో పాటు ఏ ఒక్క మంత్రి కానీ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి నివాళు లర్పించలేదని గుర్తుచేశారు. కనీసం ఆ మహనీయుని విగ్రహానికి ఒక్క పూలమాల కూడా వేయలేదన్నారు. ఈసారి అలాంటి తప్పిదం జరగకుండా ముఖ్యమంత్రి చొరవ చూపాలని కోరారు. అంబేద్కర్ విగ్రహం, స్మృతి వనం గేట్లు తెరిచి ప్రజలు సందర్శించునే అవకాశం కల్పించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

## సామాన్య రైతుకు కూడా అర్ధమయ్యేలా భూభారతి

భూభారతి అమలుపై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూభారతి పోర్టల్‌ను నేడు జాతికి అంకితం చేయబోతున్నట్లు తెలిపారు. సామాన్య రైతుకు కూడా అర్థమయ్యేలా భూభారతిని రూపొందించాలని అధికారులకు సూచించారు. భూభారతి తాత్కాలికం కాదని.. కనీసం వంద సంవత్సరాల పాటు ఉంటుందని అన్నారు. భూభారతి వెబ్‌సైట్ సైతం అత్యాధునికంగా ఉండాలని తెలిపారు. భద్రతాపరమైన సమస్యలు రాకుండా పకడ్బందీగా ఉండాలని అధికారులకు సూచించారు. భూభారతి నిర్వహణ విశ్వసనీయత సంస్థకు అప్పగించాలని చెప్పారు.
ఈ సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీసీఎల్ఏ ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్, సీఎం ఓఎస్డీ, రెవెన్యూశాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాశ్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. ప్రజలకు సౌకర్యంగా ఉండేలా భూభారతి పోర్టల్ ను రూపకల్పన చేసినట్లు నిన్నటి సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. భూభారతి పోర్టల్‌పై ప్రతి మండలంలో అవగాహన సదస్సు నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ధరణి పోర్టల్ స్థానంలో తీసుకురానున్న భూభారతిని ఈ నెల 14 నుంచి అమలు చేయనున్న నేపథ్యంలో ఉన్నతాధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి వరుస సమీక్షలు నిర్వహిస్తున్నారు. పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలో ఎంపిక చేసిన 3 మండలాల్లో తొలుత రాష్ట్ర ప్రభుత్వం ఈ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురానుంది. ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించనున్నట్లు సీఎం తెలిపారు.

# ధర్మరాజుగా ఉండాల్సిన జానారెడ్డి ధృతరాష్ట్రుడిగా మారారు.. రాజగోపాల్ రెడ్డి సంచలనం

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం జరగింది. ఈ కార్యక్రమానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తాను భువనగిరి పార్లమెంటు స్థానం విజయంలో కీలక పాత్ర వహించానని, తాను ప్రచార బాధ్యతలు చేపట్టినద్వారా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని చెప్పారు. "భువనగిరి సీట్ బీజేపీకి వచ్చేదని సర్వేలు స్పష్టంగా సూచించాయి. కానీ నేను ప్రచారంలో మళ్లీ ఫలితాన్ని తారుమారు చేయగలిగాను," అని ఆయన అన్నారు.
రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సాధన కోసం తన సోదరుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రి పదవిని త్యాగం చేసిన చరిత్రను గుర్తు చేశారు. "ఆదిశ్టానం నాకు మంత్రి పదవి ఇస్తే దాన్ని బాధ్యతగా స్వీకరిస్తాను. యాదాద్రి జిల్లా అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను," అని తెలిపారు.
తాను మంత్రి పదవి కోసం ఢిల్లీలో పైరవీలు చేయనని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడారు. ఖమ్మంలో 9 మంది గేలిస్తే 3 మంత్రి పదవులు వచ్చాయని తెలిపారు. మరి నల్లగొండలో 11 స్థానాలు గెలుస్తే మంత్రి పదవులు రెండేనా? అన్నారు.

నల్లగొండ జిల్లాకు మరో మంత్రి పదవి ఇవ్వాల్సిందే అని డిమాండ్‌ను లేవనెత్తారు. పార్టీ అధిష్టానం తనకు ఇచ్చిన హామీ అమలు చేయాల్సిందే? అన్నారు. తన మంచితనాన్ని, సహనాన్ని చేతగానితనం అనుకోవద్దని హెచ్చరించారు. ఒకాయన ఢిల్లీలో పైరవీలు చేస్తున్నారని.. నలుగురిని వెంటబెట్టుకొని వెళ్లి తనకు మంత్రి పదవి ఇవ్వు అని అడగాలంటే సిగ్గు అనిపిస్తుందన్నారు.

. "భారత క్రికెట్ జట్టులో ఇద్దరు అన్నదమ్ములు ఆడిన సందర్భాలు ఉన్నాయే గానీ, ఒకే కుటుంబం నుంచి ఇద్దరు నేతలు ఉంటే తప్పేంటి?" అని ప్రశ్నించారు.
తనపై ఉన్న నమ్మకంతోనే మంత్రి పదవి లేని తనకే భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్‌కి ప్రచార బాధ్యతలు అప్పగించారని పేర్కొన్నారు. "గత ఎన్నికల్లో ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి ఓ మంత్రిని ఇన్‌ఛార్జీగా పెట్టారు. నేను మంత్రి పదవిలో లేకపోయినా, భువనగిరి బాధ్యత నాకు ఇవ్వడం వింత కాదా? ఇదే నా సామర్థ్యానికి నిదర్శనం," అని అన్నారు. రాజకీయాల్లో సామర్థ్యం కీలకమని, అలాగే నాయకుల కృషి పట్ల గుర్తింపు కూడా ఉండాలని సూచించారు. "సమర్థత ఉన్నవారికి పదవులు ఇవ్వాలి," అని తన అభిప్రాయాన్ని వెల్లడించారు.

# అంబేద్కర్ ఆలోచనలను ముందుకు తీసుకుపోయేది ఓన్లీ మోడీ మాత్రమే: కేంద్రమంత్రి బండి సంజయ్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచణలను ముందుకు తీసుకుపోయేది కేవలం ప్రధాని మోడీ మాత్రమేనని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి నేపథ్యంలో ఆదివారం (ఏప్రిల్ 13) కరీంనగర్?లో బీజేపీ బైక్ ర్యాలీ నిర్వహించింది. అంబేద్కర్ స్టేడియం నుంచి కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బండి సంజయ్.. కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహ పాదాలకు నమస్కరించి విగ్రహాన్ని శుద్ధి చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..120 దేశాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు చేసుకుంటున్నారని అన్నారు. విగ్రహాలను శుద్ధి చేయడం అంటే వారి ఆశయాలను ముందు తరాలకు అందించడమేనన్నారు. 12 మంది ఎస్సీ ఎంపీలను మంత్రులు చేసిన ఘనత మోడీ ప్రభుత్వానిదేనన్నారు. అలాగే.. దళిత వర్గానికి చెందిన రామ్ నాథ్?ను కోవింద్?ను భారత రాష్ట్రపతిని చేసింది ప్రధాని మోడీనేనన్నారు. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ అడుగడున బాబా సాహెబ్ అంబేద్కర్?ను అవమానించిందని విమర్శించారు.
చివరకు అంబేద్కర్ మృత దేహాన్ని కూడా ఢిల్లీలో ఉంచకుండా ముంబాయికి తరలించిన పార్టీ కాంగ్రెస్ అని.. కనీసం పార్లమెంట్ సెంట్రల్ హాల్లో ఆయన ఫొటో కూడా పెట్టకుండా అవమానించారని ఫైర్ అయ్యారు. నెహ్రూ, ఇందిరా గాంధీకి భారత రత్న ఇచ్చుకున్నారు తప్ప.. అంబేద్కర్?కు భారత రత్న ఇవ్వాలని ఏనాడు కాంగ్రెస్ పార్టీ అనుకోలేదని ఆరోపించారు.

# ఎస్సీ వర్గీకరణ చట్టం అమలుకు అంతా సిద్ధం.. రేపే జీవో రిలీజ్: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14వ తేదీ నుంచి ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదివారం ప్రకటించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఎస్సీ వర్గీకరణపై కేబినెట్ సబ్ కమిటీ తుది సమావేశం జరిగింది. అనంతరం ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. చట్టం విధివిధానాలను వివరించే జీవోను రేపు జారీ చేస్తామని తెలిపారు.

సబ్ కమిటీ సమావేశంలో మంత్రులు దామోదర్ రాజ నరసింహ, సీతక్క, పొన్నం ప్రభాకర్, వన్-మ్యాన్ కమిషన్‌కు నాయకత్వం వహించిన రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్, సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, లా సెక్రటరీ తిరుపతి ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా అమలు మార్గ దర్శకాలను కమిటీ క్షుణ్ణంగా సమీక్షించి, జీవో జారీ చేయడానికి తుది ఆమోదం తెలిపింది. షెడ్యూల్డ్ కులాలకు ప్రస్తుతం ఉన్న 15 శాతం రిజర్వేషన్లను హేతుబద్ధీకరించడం ఈ ఎస్సీ వర్గీకరణ చట్టం లక్ష్యం. ఇందులో 59 ఎస్సీ ఉప కులాలను పరస్పర వెనుకబాటుతనం ఆధారంగా మూడు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ 1లో అత్యంత వెనుకబడిన 15 వర్గాలు ఉన్నాయి. మొత్తం ఎస్సీ జనాభాలో ఈ వర్గాలకు చెందిన వారు 3.288 శాతం ఉన్నారు. వారికి ఒక శాతం రిజర్వేషన్లను కేటాయించారు. మధ్యస్తంగా ప్రయోజనాలను పొందే 18 వర్గాలను గ్రూప్ 2లో చేర్చారు. మొత్తం ఎస్సీ జనాభాలో వీరు 62.74 శాతం ఉండగా.. 9 శాతం రిజర్వేషన్లను కేటాయించారు. సాపేక్షంగా మెరుగైన 26 వర్గాలకు గ్రూప్ 3లో చేర్చారు. వీరు ఎస్సీ జనాభాలో 33.963 శాతం ఉండగా.. 5 శాతం రిజర్వేషన్లు పొందనున్నారు.
కాగా, ఎస్సీ వర్గంలో క్రిమీలేయర్‌ను ప్రవేశపెట్టాలన్న కమిషన్ సిఫార్సును కూడా కేబినెట్ సబ్ కమిటీ తిరస్కరించింది. ఆర్థిక ప్రమాణాల ఆధారంగా ఏ ఉప సమూహాన్ని మినహాయించకుండా సమాన ప్రయోజనాలను నిర్ధారించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న ఏ ప్రయోజనాలను నీరుగార్చబోమని, అన్ని ఎస్సీ వర్గాల హక్కులను కాపాడుతూ న్యాయాన్ని పెంపొందించడానికి వర్గీకరణ రూపొందించబడిందని ఆయన హామీ ఇచ్చారు.
2011 జనాభా లెక్కల ఆధారంగా ఎస్సీలకు ప్రస్తుతం 15% రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని అన్నారు. తెలంగాణలో ఎస్సీ జనాభా దాదాపు 17.5% పెరిగిందని ఆయన పేర్కొన్నారు. 2026 జనాభా లెక్కల డేటా అందుబాటులోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం రిజర్వేషన్లను పెంచే విషయాన్ని పరిశీలిస్తుందని ఆయన అన్నారు.

# మోత్కూర్ బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం శుద్ధికరణ



మోత్కూర్ ఏప్రిల్ 13(క్రాంతి న్యూస్)భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 సందర్భంగా 12 రోజుల ఉత్సవాల భాగంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం శుద్ధికరణ బీజేపీ దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపుమేరకు ఈరోజు పాలడుగు గ్రామంలో 23,24వ బూత్ అధ్యక్షులు ఆళ్ల శివ ప్రసాద్, ముక్కుల గణేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఉత్సవ కన్వీనర్ కో కన్వీనర్ నార్సింగ్ మహేష్, కొంపల్లి గణేష్ అధ్యక్షతన శుద్ధికరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, మాజీ ప్రధాన కార్యదర్శి , రాధారపు మల్లేశం, బరిగెల పుల్లయ్య, బరిగల రామనరసయ్య ,నల్లపోగుల వెంకన్న, బత్తిని సతీష్ గౌడ్, కందికట్ల అజయ్ గౌడ్, గుణగంటి అలంధర్ గౌడ్, గుదే మధు, గుదే మత్స్యగిరి , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్తలకు అండగా నిలిచిన మోత్కూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



మోత్కూర్ 13ఏప్రిల్ (క్రాంతి న్యూస్)మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని వడ్డెరా కాలనికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గొలుసుల కృష్ణ, గొలుసుల రాజు ఇరువురు గాయపడిన వారికి ఈరోజు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ గుర్రం లక్ష్మీనరసింహ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్,అవిశెట్టి అవిలిమల్లు,మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి,బద్దం నాగార్జున రెడ్డి సహకారంతో 1క్వింటా25కిలోల బియ్యాన్ని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి మందుల సురేష్,మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సుంకిశాల అనిల్, పల్లపు సమ్మయ్య, కుల పెద్దలు గొలుసుల సోమయ్య, గొలుసుల దుర్గయ్య,రాంగరెడ్డి , సోషల్ మీడియా కన్వీనర్ లు బందెల రవి,పాలోజు శేఖరా చారి,కృష్ణయ్య,రాజు, నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలో పాల్గొన్న రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు



కాటారం ,ఏప్రిల్ 13 (క్రాంతిన్యూస్ ):ప్రజలకు అవసరమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.ఆదివారం కాటారం మండల పరిధిలోని ధన్వాడ సబ్ స్టేషన్ లో కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన అదనపు 33/11కెవి ఉప విద్యుత్ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం కాటారంలోని శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కాటారం గ్రామ పంచాయతి కార్యాలయంలో 50 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతి భవనం, కాటారం మండలానికి సంబంధించిన కోటి రూపాయలతో నిర్మించనున్న స్పోర్ట్స్ స్టేడియం కాంప్లెక్స్ నిర్మాణం (వాలీబాల్ కోర్టు, బాస్కెట్ బాల్ కోచ్, బ్యాడ్మింటన్ కోర్టు,ఓపెన్ జిమ్, క్రికెట్ నెట్) శంకుస్థాపన, 14 లక్షలతో కాటారంలో చిల్డ్రన్స్ పార్క్, 2 కోట్లతో పిడబ్ల్యు రోడ్డు దామరకుంట నుండి మానేరు వరకు బీటీ రోడ్ వరకు, 3 కోట్లతో ఒడిపిలవంచ నుండి గూడూరు జెడ్పీ రోడ్డు వరకు బీటీ రోడ్డు, 3 కోట్ల,95 లక్షలతో పిడబ్ల్యు రోడ్డు నుండి ధన్వాడ బూడిద పల్లి వరకు బీటీ రోడ్డు, 2 కోట్లతో గుండ్రాతిపల్లి నుండి ఊట్లపల్లి పోచమ్మ దేవాలయం వరకు బీటీ రోడ్డు, కోటి 90 లక్షల రూపాయలతో కాటారం మండలంలోని గ్రామాలలో అంతర్గత సిసి రోడ్డు మరియు సైడ్ డ్రైన్స్ నిర్మాణ పనులకు మరియు 2005 మహిళా సంఘాలకు 3,12,64,235 రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి శంకుస్థాపనలు, పంపిణీ చేశారు. అంతకుముందు కాటారం, మహాముత్తారం, మలహర్ రావు, మహాదేవ్ పూర్ మండలాలకు వైకుంఠ రథాలకు అంబేద్కర్ చౌరస్తాలో మంత్రి ప్రారంభోత్సవం చేసి నాలుగు మండలాలకు అందచేశారు. కోటక్ మహీంద్రా బ్యాంక్ సిఎస్ ఆర్ నిదులు 20 లక్షలతో అందించిన అంబులెన్స్ పలిమెల మండలానికి మంత్రి మీదుగా ప్రారంభోత్సవం చేసి అందచేశారు.

మాజీ సభాపతి శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా పుష్పగిరి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు, అద్దాలు పంపిణీ కార్యక్రమాన్ని బిఎల్ఎం గార్డెన్స్ లో మంత్రి కంటి అద్దాలను పేషెంట్లకు అందచేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు కాటారం, మహాదేవపూర్, మహ ముత్తారం, మలహర్ రావు, పలిమెల మండల కు సంబంధించి 243 మంది లబ్ధిదారులకు కోటి 90 లక్షల విలువ వేసి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.

ధన్వాడ పాఠశాలలో 100 డేస్క్ బెంచ్ లను కాటారం మండలానికి సంబంధించిన 8 పాఠశాలలకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రజలు చాలా సార్లు తన దృష్టికి తెచ్చారని అవన్నీ నేడు నెరవేర్చే అవకాశం తనకు వచ్చిందని తెలిపారు. అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపట్టినట్లు తెలిపారు.

పిల్లలను బాగా చదివించాలని ఆ క్రమంలో అన్ని హంగులు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాజీవ్ యువ వికాసం ద్వారా 50 వేల నుండి 4 లక్షల వరకు సబ్సిడీ ఇస్తున్నామని దరఖాస్తు చేసుకోవాలని పథకం వివరాలను వివరించారు. ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్నదని, మిగిలిన వాటా బ్యాంకు లేదా లబ్ధిదారులు చెల్లించాలని సూచించారు. పథకాన్ని నిష్పక్షపాతంగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని సూచించారు. మీరు మరో 10 మందికి ఉపాధి కల్పించాలని తెలిపారు. మే 15 నుండి 26వ తేది వరకు జరుగనున్న సరస్వతి పుష్కర పనులను 35 కోట్ల

తో చేపట్టినట్లు తెలిపారు. టెంట్ సిటి ఏర్పాటు ద్వారా భక్తులకు సౌకర్యాలు కల్పన పనులు చేపట్టినట్లు తెలిపారు. తన తండ్రి శ్రీపాదరావు రావు ఆశయ సాధనకు కృషి చేస్తున్నామని ఈ క్రమంలో మరింత.ఎం ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో డిపిఓ నారాయణరావు, డిఆర్డిఓ నరేష్ పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్హార్ నాయక్, ఎంపీడీవో బాబు, తహసిల్దార్ నాగరాజు, ఎంపిఓ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రీడలతో పాటు జీవితంలో రాణించాలి

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్ గౌడ్**




తిర్యాని,13 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): తిర్యాణి మండలంలోని యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రీడలతో పాటు జీవితంలో రాణించాలి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్ గౌడ్ అన్నారు. శ్రీరామనవమి పురస్కరించుకొని కే బి చౌక్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధానం చేసే కార్యక్రమానికి ఆయనతోపాటు తిర్యాని ఎస్ఐ శ్రీకాంత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.



ఆదివారం రోజున గెలిచిన విజేతలకు బహుమతులు ప్రచారం చేశారు. ఈ టోర్నమెంట్లో చింతపల్లి దేగ క్రికెట్ టీం మొదటి స్థానాన్ని సాధించగా, కే బీచ్ చౌక్ ద్వితీయ స్థానాన్ని సాధించాయి అనంతరం ఎస్ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ యువత చెడు మార్గంలో ప్రయాణించకుండా క్రీడలో చదువులతో పాటు ముందుకెళ్లాలని సూచించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్ గౌడ్ మాట్లాడుతూ మండలానికి చెందిన యువకులపై తనకు ఎంతో నమ్మకం ఉందని తెలిపారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఇటు జీవితంలో అటు క్రీడల్లో రాణించి గొప్ప స్థాయిలో ఉండాలని సూచించారు. మండల కేంద్రంలో మినీ స్టేడియం ఏర్పాటు చేయుటకు ప్రణాళిక రూపొందించామని తెలిపారు.అదే విధంగా జిమ్ము ఏర్పాటుకు కావలసిన పరికరాల సమకూర్చడంలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అంతకుముందు ఈ టోర్నమెంట్ లో భాగంగా ఫైనల్ మ్యాచ్ ను మాజీ శాసనసభ్యులు ఆత్రం సక్కు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిత్తారి సాగర్, మండల నాయకులు వెంకటేశం గౌడ్, ఆత్రం సక్కు యూత్ ఫోర్సు అధ్యక్షులు ఆత్రం వినోద్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు మేడిశెట్టి శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుద్దే విజయ్, చిన్నయ్య మేనేజ్మెంట్ మడావి రాజేష్, పడాల రాజశేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల మంజూరు చేయాలి




ముస్తాబాద్,13 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): రాజన్న సిరిసిల్ల ముస్తాబాద్ మండలంలో డిగ్రీ కళాశాల సాధన కన్వీ నర్ చింతోజి బాలయ్య ఆధ్వర్యంలో ముస్తాబాద్ మండలానికి డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని విద్యార్థులతో కలిసి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో డిగ్రీ కళాశాల లేక చాలామంది విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని దూర ప్రాంతాలకు వెళ్లలేక చెడు మార్గాలకు విద్యార్థులు ఆకర్షితులవుతున్నారని వారన్నారు ఈ సందర్భంగా విద్యా అభిమాని నల్ల బాబు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి వచ్చే విద్యా సంవత్సరంలో తరగతులను ప్రారంభించాలని మంజూరు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

రాయపర్తి,13 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కొలన్ పల్లి పీఏసీఎస్ చైర్మన్ జక్కుల వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కొండూరు, కేశవాపురం గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటను అమ్ముకునే సౌకర్యం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిట్యాల వెంకటేశ్వర్లు, డైరెక్టర్ లు గజ్జి శ్రీను, వంగాల ఎల్లయ్య, తోట మమత, మత్తాడి విద్యాసాగర్, జలగం ఎల్లమ్మ, మాలోతు దేవేందర్, అలుగోజు రమేష్, అన్నమనేని సునీల్ రావు, గుగులోత్ సోమన్న, ఆవుల కేశవ రెడ్డి, ఎనబోతుల వసంత, సొసైటీ కార్యదర్శి ఎస్ యాదగిరి పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



# మహనీయుల విగ్రహాల శుద్ధికరణ



ముస్తాబాద్,13 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర బిజెపి మండల శాఖ అధ్యక్షులు మెరుగు అంజగౌడ్ ఆధ్వర్యంలో మహనీయుల విగ్రహాల శుద్ధికరణ కార్యక్రమం చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయులు కలలుగన్న సమాజ అభివృద్ధిలో భారత ప్రధాని నరేంద్ర మోడీ ముందున్నారని ఈ కార్యక్రమంలో ప్రతాప రామకృష్ణ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి కమిటీ కారి పద్మ శ్రీనివాసరావు సౌల క్రాంతి బాధ నరేష్ మల్లారం సంతోష్ కరెడ్ల మల్లారెడ్డి బిజెపి నాయకులు పాల్గొన్నారు

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసన సభాపతి దుద్దిల్ల శ్రీపాద రావు వర్ధంతిని ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



రామగుండం ,ఏప్రిల్ 13 (క్రాంతిన్యూస్ ):గోదావరిఖని బస్టాండ్ ఎదుట అజాతశత్రువు, అందరివాడు, మంథని ముద్దుబిడ్డ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసన సభాపతి స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా, ఆయన స్మృతిని స్మరించుకుంటూ ఘన నివాళు లర్పించారు ఎమ్మెల్యే. రాజ్ ఠాకూర్

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూదుద్దిల్ల శ్రీపాద రావు రాష్ట్ర రాజకీయాలలో అపూర్వ ముద్ర వేసిన మహనీయుడు. ప్రజా సమస్యల పరిష్కారానికి జీవితాన్ని అంకితమిచ్చిన సుపరిచిత నాయకుడు. ఆయన ప్రజాస్వామ్య పరిరక్షణకు చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయి.అని మంథని, గోదావరిఖని ప్రజల హృదయాలలో ఆయన అమరుడై ఉన్నారు. ఇటువంటి మహనీయుని స్మరణ మనకు గొప్ప గౌరవం." అని పేర్కొన్నారు

.వర్ధంతి కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని, ఘన నివాళులు అర్పించారు

## శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.



చెన్నారావుపేట ,ఏప్రిల్ 13 (క్రాంతిన్యూస్ ): వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో శనివారం గుడి చైర్మన్ ఊడుగుల వేణుఆధ్వర్యంలో శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలోశివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్మించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగాఆలయానికి చేరుకుని నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీదొంతిమాధవరెడ్డి



మొక్కలు చెల్లించాడు, అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలని ఆయన అన్నారు, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో. ఉప్పరపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ వట్టే తిరుపతి రెడ్డి,వ్యవసాయ శాఖ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్. జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, చెన్నారావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్,అమీనాబాద్ మాజీ సర్పంచ్ రమేష్ , తోకల శ్రీనివాస్ రెడ్డి, నన్నే బోయిన రమేష్ ,మండల యువ నాయకుడు వట్టే శ్రీనివాసరెడ్డి. సిద్ధన మంచాల సదయ్య, అందే వెంకటేశ్వర్లు మాజీ కాంగ్రెస్ సర్పంచ్, పెరుమాండ్ల లక్ష్మారెడ్డి, రమేష్, పెరుమాండ్ల మల్లారెడ్డి, బల్గూరి నరేందర్ రెడ్డి, అనుమాండ్ల నాగరాజ్ , దొనకొండ కర్ణాకర్ రెడ్డి, రూపిక, శ్రావణ్ , పెరుమాండ్ల సుదర్శన్ రెడ్డి,సమ్మెట బిక్షపతి, వట్టే రవి కిరణ్ రెడ్డి, వట్టే భరత్ కుమార్ రెడ్డి, సామల సంపత్, కుంట తిరుపతి, పోలాటి గణపతి రెడ్డి, గుల్లపల్లి రమేష్, బొమ్మెర కుమ్మాలు, పులి సారయ్య ,తదితరులు పాల్గొన్నారు

## చెన్నారావుపేట సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ మండల అధ్యక్షుడిగా గుగులోత్ రవీందర్ ప్రధాన కార్యదర్శిగా బొంత సురేష్.







చెన్నరావు పెట ,ఏప్రిల్ 13 (క్రాంతిన్యూస్ ):వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ మండల కమిటీ అధ్యక్షునిగా గుగులోత్ రవీందర్ నాయక్ మండల ప్రధాన కార్యదర్శిగా బొంత సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ యొక్క ఎన్నిక జాతీయ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఎలుగండ్ల వెంకటేష్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి ప్రధాన కార్యదర్శి మన్నెం వీరేందర్ రెడ్డి గౌరవ అధ్యక్షుడు గుగులోత్ అమృనాయక్ వరంగల్ జిల్లా ఇంచార్జీ పూర్ణ కుమార్ ల ఆదేశానుసారం చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో ఆదివారం నాడు ఏర్పాటు చేసిన సమావేశంలో మండల అధ్యక్ష కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాట కుమారస్వామి మన్నెం వీరేందర్ రెడ్డిలు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పౌరులకు ఓ వజ్రాయుధం లాంటిదని దానిని ఇచ్చిన పథకాలను సద్వినియోగం పరుచుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు అయిన అధ్యక్ష కార్యదర్శులు రవీందర్, సురేష్ లు మాట్లాడుతూ ప్రభుత్వంలో అధికారులు ప్రజలకు ఏర్పాటుచేసిన నిధులను సరియైన పద్ధతిలో సద్వినియోగం చేయడం లేదని అలాంటి ప్రభుత్వాలకు అధికారులకు ప్రజలకు వారధిగా పనిచేస్తామన్నారు.ఈ అవకాశాన్నిచ్చిన పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల అధ్యక్షుడు గూడెం అమరేందర్ నెక్కొండ మండల అధ్యక్షుడు జాటోత్ అనిల్ నాయక్, చెలుకలపెల్లి రాజు, తొగరు బుచ్చిరెడ్డి ,గూగులోత్ వీరన్న, బానోత్ మాంజ్య, మాలోత్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## 7నుండి 8 వ డాన్ కు ప్రమోట్ అయిన కరాటే మొండయ్య ను సన్మానించిన విశ్వభారతి విద్యాసంస్థల..చైర్మన్ బంధారపు యాదగిరి గౌడ్




రామగుండం ,ఏప్రిల్ 13 (క్రాంతిన్యూస్ ):ఇటీవల సికింద్రాబాద్ లో జరిగిన కరాటే బెల్ట్ టెస్ట్ కార్యక్రమంలో గోదావరిఖనికి చెందిన మొండయ్య కు 7వ డాన్ నుండి 8వ డాన్ కు ప్రమోట్ అయ్యారు .దేశవ్యాప్తంగా హాజరైన బ్లాక్ బెల్ట్ పది మంది నుండి ఏడుగురిని సెలెక్ట్ చేశారు. ఇందులో గోదావరిఖని కి చెందిన మొండయ్య గౌడ్ ఉండడం సంతోషం అని, ఈ ప్రాంతానికి గర్వ కారణమని విశ్వ భారతి సంస్థల అధినేత యాదగిరి గౌడ్ అన్నారు .ఈ సందర్భంగా నేషనల్ ఛాంపియన్ 10వ డాన్ వాసన్ వీరికి బెల్ట్ లను ప్రదానం చేశారు.

ఈ సందర్భంగా విశ్వ భారతి విద్యాసంస్థల్లో నవోదయ హై స్కూల్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కరాటే మొండయ్య ను ఘనంగా పాఠశాలల యజమాన్యం సన్మానించింది ఈ కార్యక్రమానికి హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్ అధ్యక్షులు వహించగా ముఖ్యఅతిథిగా విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ ఇన్చార్జ్ మధుకర్ పాల్గొన్నారు

## 30 వసంతాల నంది మేడారం ఎస్ ఎస్ సి" పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రామగుండం ,ఏప్రిల్ 13 (క్రాంతిన్యూస్ ): ధర్మారంమండలంలోని నంది మేడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరు నుంచి పదవ తరగతి చదివిన విద్యార్థులు 1994–1995 సంవత్సరం పదవ తరగతి పూర్తయిన 30 సంవత్సరాల తర్వాత తాము చదువుకున్న పాఠశాలలో కలుసుకొని యోగక్షేమాలుతెలుసుకున్నారు.చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు చదివిన బడి పరిసరాలను చూసి భాగోద్వేగానికి గురయ్యారు నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ చదవు తో ఈరోజు వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా తమకు పాఠాలు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పాపి రెడ్డి, నర్సింగం పాల్గొని పూర్వ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు . ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆవుల రాజేష్, ఆకారి రాజేశం, బోయిని తిరుపతి,దుంపటిశ్రీనివాస్,బందెల వంశీధర్, పొన్నవేని కొమరయ్య, ఏంపల్లి శ్రీప్రవీణ్, బద్దం తిరుమలరెడ్డి,యతీశ్వర్ రెడ్డి,లింగమూర్తి,తోకలవంశి నర్సయ్య ,సుదర్శన్ నూనె రవి,గోపికిషన్,సత్యనారాయణ,శేఖర్,వంశీప్రియ,సుజాతపద్మజ,మంజుల, ప్రసన్న కుమారి,విజయ,మంగ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువవికాస్ దరఖాస్తు గడువు పెంచాలి!

### ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ



చంద్రుగొండ ,ఏప్రిల్ 13 ( క్రాంతిన్యూస్ ):రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం నూతనంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తు తేదీని మరో వారం రోజులు పొడిగించి కుల ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్లు త్వరగా వచ్చేలాగా చూడాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ కోరారు, అర్హులైన నిరుద్యోగ యువతకు ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో అండగా నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు.రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు చేసుకోడానికి కుల ఆదాయ ధ్రువీకరణ పత్రం కోసం నిరుద్యోగులు తీవ్రంగా రోజుల తరబడి ఇబ్బందులు పడుతూ తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని ఇప్పటికే లక్షలాది మంది దరఖాస్తు చేసుకోగా చేసుకోవడానికి ప్రయత్నిస్తున్న వారు ఇంకా లక్షల్లో ఉన్నారని తెలిపారు. ఉద్యోగ సమస్య ,ఉద్యోగ ఉపాధి అవకాశం లేని వారు ఎంత ఉన్నారో అర్థమవుతుందన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు.

# విఠలాపురంలో అంగరంగ వైభవంగా రామాలయం ప్రతిష్ట కార్యక్రమం



తాళ్లూరు,13 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): మండలంలోని విఠలాపురంలో రూ. 2కోట్ల రూపాయల వెచ్చించి నిర్మించిన రామాలయంను 13వ తేదీ ప్రతిష్ట కార్యక్రమంలో ఏర్పాటు చేశారు విఠలాపురం కాలనీ ఏర్పాటు సమయంలో నాలుగు అడుగుల ఎత్తులో గుడి నిర్మించి రాములవారి శిలను ఏర్పాటు చేసి పూజలు చేస్తున్నారు. వివాహాల సమ యంలో దేవునికి ఎదురు నడిస్తూ ఆలయం వద్ద పూజలు చేయటం, శ్రీరామనవమి వేడుకలు జరపటం ఆనవాయితీ. ఆచిన్న విగ్రహం స్థానే రామాలయం నిర్మించాలని తలంచి ఐదేళ్ల క్రితం భూమి పూజ చేశారు. ప్రభుత్వ సహకారంతో సీఎస్ఎఫ్ కింద రూ.16లక్షలు మంజూరుకాగా గ్రామస్తులు, దాతల సహకారంతో రూ.50 లక్షలు సమకూర్చి రామాలయ నిర్మాణ పనులు చేపట్టారు. ఆలయనిర్మాణ నిర్వహకులు వివిధ ప్రాంతాల్లో వున్న ఆలయాలను పరిశీలించి అత్యంత వైభోవేపేతంగా వుండే ఆలయనిర్మాణంకు శ్రీకారం చుట్టారు. ఆలయ గర్భగుడి, శిఖరం వరకు రాతి కట్టడం తో నిర్మించారు. ఆలయ ప్రహరీగోడ చుట్టూ రామాయణ కథ భక్తులకు అర్థమయ్యే రీతిగా రాములవారి జీవిత విశేషాలు తెలిసే రీతిగా



పలుచిత్రాలను చిత్రీకరించారు. అన్ని హంగులతో ఆలయనిర్మాణం చేపట్టి దాతలు, ప్రభుత్వ సహకారంతో రూ.50లక్షలు సమకాగా మిగిలిన కోటిన్నర రూపాయలను గ్రామవాసి మారం సుబ్బరాయుడు కుమారుడు యుఎస్ఏలో వ్యాపార దిగ్గజం మారం అంజిరెడ్డి తానే స్వయంగా సమకూర్చాడు. ఆలయ నిర్మాణ పనులు పూర్తి కావటంతో ఆదివారం ఆలయప్రతిష్ట దేవతా మూర్తుల



విగ్రహ, కలిశ ప్రతిష్ట కార్యక్రమానికి ఏర్పాటు చేపట్టారు. ఈ కార్యక్రమానికి దర్శన నియోజకవర్గం ఎమ్మెల్యే బూచపల్లి శివప్రసాద్ రెడ్డి జడ్పిటిసి బూచేపల్లి వెంకాయమ్మ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి యాంకర్ శ్యామల మత్తుల అశోక్ రెడ్డి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మరియు ఎందరో రాజకీయ నాయకులు వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

# ఓకే కాన్పులో ముగ్గురికి జన్మనిచ్చిన తల్లి



ముస్తాబాద్,13 ఏప్రిల్ ((క్రాంతిన్యూస్ ): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలము చిప్పలపల్లి గ్రామానికి చెందిన పోడెండ్ల సృజన మహేష్ దంపతులకు మొదటి కాన్పులో పాప జన్మించింది తరువాత కాలక్రమంలో సృజన మళ్ళీ ప్రెగ్నెన్సీ కావడంతో ముస్తాబాద్ మండల కేంద్రం లో గల తిరుమల నర్సింగ్ హోమ్ లో గత కొన్ని సంవత్సరాలుగా మండలంలో వైద్య సేవలు అందిస్తున్న డా? ఎరవెల్లి చంద్రశేఖర్ రావు - డా?ఎరవెల్లి అనురాధ ల ఆధ్వర్యంలో శ్రీ తిరుమల నర్సింగ్ హోమ్ లో రెగ్యులర్ చెకప్ చేయించుకునేది. డెలివరీ సమయం కావడం తో పరీక్షలు చేసిన వైద్యులు సాధారణ కాన్పు సాధ్యం కాకపోవడంతో శస్త్రచికిత్స చేయగా ఆ తల్లి ముగ్గురు పిల్లలకు జన్మనిచ్చిన అరుదైన ఘటన మండలంలో చోటు చేసుకుంది. ముగ్గురు లో ఒక బాబు, ఇద్దరు పాపలు పుట్టడం విశేషం.ఈ సందర్భంగా హాస్పిటల్ లో ఒకే కాన్పులో ముగ్గురు శిశివులు జన్మించడం.తల్లీబిడ్డలు ఆరోగ్య క్షేమంగా ఉండటం సంతోషకరమన్నారు. కాన్పుకు సంబంధించి శస్త్ర చికిత్సలో ప్రసవం చేసిన డా? టి. స్రవంతి డా? శ్రీకాంత్ లను నా కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు,బంధువులు డాక్టర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు పుట్టిన ముగ్గురు పిల్లలు ఆరోగ్యంగా ఉండటంతో



కుటుంబంతా సంతోషంలో మునిగిపోయారు..ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఇలాంటి ప్రసవాలు అరుదుగా జరుగుతుంటాయని తెలిపారు శిశు వు ల్లో ఒకరు 1.4 మరొకరు1.4 ఇంకొకరు1.4 కిలోలు బరువు ఉన్నారని తల్లి బిడ్డలు క్షేమంగా గా ఉన్నారని మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి వారన్నారు.

# కాసిపేట మండల కేంద్రంలోని దుబ్బగూడెం గ్రామంలో సన్న బియ్యం తో..సహపంక్తి భోజనం



కాసిపేట,13 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): మన ప్రియతమా నాయకులు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాలతో కాసిపేట మండలంలోని దుబ్బగూడెం గ్రామం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న సన్న బియ్యం పేదవాడి ఇంట సహపంక్తి భోజనం కార్యక్రమం హాజరైన పేదవాడి ఇంట భోజనం చేసిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ అనంతరం రత్నం ప్రదీప్ మాట్లాడుతు మన



ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి. మంత్రి వర్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి మన నాయకులు బెల్లంపల్లి శాసన సభ్యులు వినోద్ ప్రతి పేదవాడు గొప్పగా బ్రతకాలి అని మంచి నాణ్యమైన భోజనం చేయాలని సంకల్పం తో ప్రతి కుటుంబాల కు ప్రతి వ్యక్తి కి 6 కిలోల సన్నబియ్యం పంపిణీ చేస్తుందని మన నాయకులు లివినోద్ కూడా కాసిపేట మండలాన్ని అభివృద్ధి పథం లో ముందు అంజలో ఉంచుతాడని చెప్పడం జరిగింది దుబ్బగూడెం గ్రామ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణి కార్యక్రమం పట్ల ఆనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# భీమ్ పెల్లిలో ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మీడియా కన్వీనర్ వాసాల శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ ఆకినాపల్లి బిక్షపతి



కమలాపూర్,13 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని భీంపల్లి గ్రామంలో ఐకెపి కేంద్రాన్ని మీడియా కన్వీనర్ వాసాల శ్రీనివాస్ మరియు మార్కెట్ డైరెక్టర్ ఆకిన పెల్లి బిక్షపతి ఆదివారం రోజున ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు కుక్కల ఓదెలు, రాములవారి దేవాలయ కమిటీ చైర్మన్ తోట శంకరయ్య, ఎండి తాజ్, జవ్వాజి కుమారస్వామి, కొల్లూరు రమేష్, కుక్కల కుమార్, తాళ్లపల్లి గణేష్, గ్రామ టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ, టీపీసీసీ పిలుపుమేరకు జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్




కుత్బుల్లాపూర్,13 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా 26, 30, 31, 32, 33వ వార్డులలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సిరెడ్డి భూపతి రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మహాత్మ గాంధీ వారసత్వాన్ని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానపరచడం అంటే యావత్ మన దేశ ప్రజలను అవమానపరిచినట్లే అన్నారు. బిజెపి పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాసౌమ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందాన్నారు. బిజెపి అసమర్థ పాలనపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో బస్తి నుండి బజారు వరకు జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.. డివిజన్ స్థాయి,మండల స్థాయి, బూత్ స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు..ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అపర భద్రాద్రిలో నేడే పెద్ద రథోత్సవం

## భారీగా హాజరుకానున్న భక్తులు

## ఏర్పాట్లను పరిశీలించిన ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు



ఇల్లందకుంట,13 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలోనిఅపర భద్రాద్రి పేరుందిన సీతారామ చంద్ర స్వామి కి ఆదివారం రాత్రి 11గంటలకు చంద్ర రథోత్సవం (పెద్ద రథం) పైకి స్వామివారిని తీసుకొని వచ్చి సోమవారం సాయంత్రం సుమారు 4 గంటలకు ఊరేగింపు కార్యక్రమాన్ని ఆలయ కమిటీ భక్తుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించనున్నారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం ఆలయంలో ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో నిర్వహిస్తారని భక్తులందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు తెలిపారు. స్వామి వారి కళ్యాణం తర్వాత జరిగిన కార్యక్రమాల్లో భాగంగా నేడు స్వామివారిని చంద్ర రథం పైకి తీసుకొని వచ్చి ఆలయ పుర వీధుల గుండా స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు చేయడం ఆనవాయితీగా వస్తుంది. నేడు జరగబోయే ఈ పెద్ద రతోత్సవం కార్యక్రమానికి సుమారు 50 వేల మంది వరకు భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు క్యూలైన్ మార్గాన్ని, చలువ పందిర్లు, వైట్ టెంట్ పాండా లు, తాగునీటి ఏర్పాట్లను పరిశీలించారు. నేడు జరగబోయే పెద్ద రథం కార్యక్రమానికి భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతారని వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను చేశామని భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రశాంతంగా తమ గమ్యస్థానాలకు చేరుకునే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ధర్మ కర్తలు పరమేష్, చిరంజీవి, రామ్ రెడ్డి, రాజేందర్,నారాయణ రెడ్డి, నాగరాజు, రాజు యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దండకారణ్యంలో ఆదివాసీలపై దాడులను ఆపాలి

## ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలి

## ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక బహిరంగ సభ కరపత్రం ఆవిష్కరణ




పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ నాయకులు

మంథని,13 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): మండలం కేంద్రం లోని ప్రెస్ క్లబ్ లో ఆదివాసీలపై దాడులకు వ్యతిరేకంగా ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 20 నా బద్దం ఎల్లారెడ్డి భవన్, గణేష్ నగర్, కరీంనగర్ లో నిర్వహించే బహిరంగ సభ కరపత్రాన్ని ఆదివారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక కన్వీనర్ ముడి మడుగుల మల్లన్న మాట్లాడుతూ....అడవులలోని కొట్లాది అటవీ, ఖనిజా సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి 1990 నుండి 2025 వరకు ఆపరేషన్ జన జాగరన్ అభియాన్, సల్వాజూడం, గ్రీన్ హంట్, ఆపరేషన్ సమాధాన్,%జ%ఆపరేషన్ అనకొండ, చివరకు ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులను అడవులనుండి వెళ్లగొట్టే ప్రయత్నాలు కేంద్రం ప్రభుత్వం చేస్తున్నదని, అందులో బాగాంగానే ఆరు నెలల పసి గుడ్డు మంగ్లీ సోడి మొదలు రేణుకవ మిడ్కో వరకు దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగిస్తున్నదని ఆరోపించారు. దీని కోసం ఆదివాసీలకు అన్ని వర్గాల ప్రజలు ,దళితులు, మేధావులు, హక్కుల కార్యకర్తలు అండగా ఉండాలని కోరారు. భూమి, భూక్తి, విముక్తి, ఆత్మగౌరవం కోసం జరిగిన ఇంద్రవెల్లి పోరాటంలో ఆదివాసులపై జరిగిన హత్యకాండను నిరసిస్తూ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సభకు వక్తలుగా వీక్షణం ఎడిటర్ ఎన్. వేణుగోపాల్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, సి ఎల్ సి ,రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, సిపిఐ యం ఎల్ ఏ , కూనంనేని సంబశివరావు, సి ఎల్ సి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్. నారాయణ రావు, సిపిఐ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు, మాజీ యం ఎల్ ఏ గుమ్మడి నర్సయ్య, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు కట్ట విశ్వనాథ్, సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామి పాల్గొనట్లు వారు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, రైతులు, రైతు కూలీలు, కార్మిక, కర్షక, మహిళా, యువజన,విద్యార్థి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక నాయకులు గుమ్మడి కొమురయ్య , రామిళ్ల బాపు, ఎరుకల రాజన్న, పొన్నం రాయమల్లు, యాదన్న, చందు తదితరులు పాల్గొన్నారు.

# మంథని ప్రజలకు సేవ చేయడమే మహాభాగ్యం



మంథని,13 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): మంథని ప్రజలకు సేవ చేయడమే మహాభాగ్యం అని, దివంగనేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్, మా తండ్రి శ్రీపాదరావును మంథని ప్రజలు మరువలేరని, మా తండ్రి శ్రీపాదరావుకు కుటుంబం కంటే ఎక్కువ మంథని ప్రజలకు సేవ చేయడమే మహాభాగ్యంగా భావించేవారు అని తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు పేర్కొన్నారు.

ఆదివారం మాజీ స్పీకర్ శ్రీపాదరావు 26వ వర్ధంతి పురస్కరించుకొని మంథని పట్టణ, మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంథని బస్టాండ్ లో ప్రయాణికులకు, సిబ్బందికి శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... మంథని ప్రజలకు సేవ చేయడంలో దుద్దిల్ల కుటుంబం ముందుంటుందని, ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయడం పూర్వజన్మ సుకృతం అని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు కష్టం వచ్చినప్పుడు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి, మాజీ మున్సిపల్ పాలకవర్గం, మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, పట్టణ పార్టీ అధ్యక్షుడు పోలు శివ, మండల యూత్ అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, సీనియర్ నాయకులు బాలాజీ, వోడ్నాల శ్రీనివాస్, మంథని సత్యం, రావికంటి సతీష్, దొరగోర్ల శ్రీనివాస్, ప్రవీణ్, సోషల్ మీడియా ఇన్చార్జి ఆరెల్లి కిరణ్ గౌడ్, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు రాజేందర్, నాయకులు మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్‌టీతో డయాబెటిస్ అదుపులో ఉంటుందా..?
## షుగర్ బాధితులంతా ఈ విషయాలు తెలుసుకోవాల్సిందే..!

హెల్త్ న్యూస్ ,ఏప్రిల్ 13 (క్రాంతిన్యూస్ ):డయాబెటిస్ అనేది తీవ్రమైన ఆరోగ్య సమస్యల్లో ఒకటి. ఇది అన్ని వయసుల వారిలో కనిపిస్తుంది. పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరూ డయాబెటిస్‌కి



బాధితులుగా మారుతారు. షుగర్ వ్యాధిని అదుపులో ఉంచుకునేందుకు జీవనశైలి, ఆహారం రెండింటినీ మెరుగుపరుచుకోవడం అవసరం. దీన్ని అదుపులో ఉంచుకునేందుకు గ్లైసెమిక్ ఇండెక్స్ 55 కంటే తక్కువ ఉన్న వాటినే తినాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. వీటినే తీసుకుంటే షుగర్ వేగంగా పెరిగే ప్రమాదం ఉండదని పేర్కొంటున్నారు. చక్కెర పెరగకుండా నిరోధించేందుకు క్రమం తప్పకుండా గ్రీన్ టీ తాగడం అలవాటు చేసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుందని పలు అధ్యయనాలు పేర్కొంటున్నాయి. గ్రీన్ టీ అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాల దృష్ట్యా.. ప్రపంచవ్యాప్తంగా దాని డిమాండ్ పెరిగింది. ఇది అనేక రకాల దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించే ప్రభావవంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. గ్రీన్ టీ డయాబెటిస్‌కి ఆరోగ్యంపరంగా ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు.

గ్రీన్ టీ కేవలం రిఫ్రెషర్ పానీయం మాత్రమే కాదని.. వ్యాధుల నుంచి దూరంగా ఉంచడంలో ఇది సహాయపడుతుంది. రక్తంలో షుగర్ లెవల్స్‌ని నియంత్రించేందుకు మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి గ్రీన్ టీ గొప్ప పానీయమని పరిశోధకులు గుర్తించారు. గ్రీన్ టీలో కాటెచిన్ అనే మూలకం ఉంటుంది. ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచడానికి ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. గ్లూకోజ్‌ను గ్రహించే కణాల సామర్థ్యాన్ని మెరుగుపరచడం ద్వారా రక్తంలో చక్కెరను సమర్థవంతంగా నియంత్రించడంలో ప్రయోజనం పొందొచ్చు. మెడిటేరియన్ డైట్ ప్లాన్‌లో గ్రీన్ టీని చేరిస్తే టైప్-2 డయాబెటిస్‌ని నివారించడంలో సహాయపడుతుందని పరిశోధన చూపిస్తుంది. దీన్ని అలవాట్లు చేసుకున్న వ్యక్తులకు డయాబెటిస్ వచ్చే ప్రమాదం తక్కువగా ఉన్నది. పరిశోధనలో, గ్రీన్ టీ ఇన్సులిన్ కార్యకలాపాలను పెంచడంలో, ఇన్సులిన్ నిరోధకతను తగ్గించడంలో సహాయపడుతుందని నిపుణులు గుర్తించారు.

అధ్యయనాల్లో ఏం గుర్తించారంటే..?

కొన్ని అధ్యయనాల ప్రకారం.. ప్రతిరోజూ రెండు నుంచి మూడు కప్పుల గ్రీన్ టీ తాగేవారికి టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం 19శాతం తక్కువగా ఉండవచ్చు. ఈ పానీయాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం ఉపవాసం సమయంలో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. ఇది కంటి సమస్యలు, గుండె సమస్యలు, నరాల సమస్యలు వంటి మధుమేహం వల్ల కలిగే ఇతర సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. డయాబెటిస్ నిర్వహణలో బరువు నియంత్రణ కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. జీవక్రియను పెంచడం ద్వారా బరువు తగ్గడంలో గ్రీన్ టీ మీకు సహాయపడుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు గుండె జబ్బులు వచ్చే ప్రమాదం కూడా ఎక్కువగా ఉంటుంది. గ్రీన్ టీ తాగడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో, రక్తపోటును సమతుల్యం చేయడంలో కూడా సహాయపడుతుందని అధ్యయనాలు గుర్తించాయి. చెడు కొలెస్ట్రాల్ తగ్గించడంలో, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడంలో ఇది సహాయపడే పానీయమని స్టడీస్ చెబుతున్నాయి. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఓ అధ్యయనం ప్రకారం గ్రీన్ టీ తీసుకోవడం వల్ల గుండె జబ్బుల ప్రమాదాన్ని 31శాతం తగ్గించుకోవచ్చు. అయితే, గుండె ఆరోగ్యానికి గ్రీన్ టీ వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకోవడానికి మరిన్ని క్లినికల్ ట్రయల్స్ అవసరమని నిపుణులు పేర్కొంటున్నారు.

## రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయి తగ్గితే?

హెల్త్ న్యూస్ ,ఏప్రిల్ 13 (క్రాంతిన్యూస్ ): రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయి అవసరమైనంత మోతాదులో వుండాలి. అలా లేకపోతే ఏమవుతుందో తెలుసుకుందాము. హిమోగ్లోబిన్ శరీరంలోని వివిధ భాగాలకు ఆక్సిజన్‌ను తీసుకువెళుతుంది. అందువల్ల, హిమోగ్లోబిన్ తగ్గితే, మీరు అలసిపోయినట్లు భావిస్తారు. తగినంత ఆక్సిజన్ లేకపోవడం వల్ల మీకు ఊపిరి తీసుకోవడం కష్టంగా అనిపించవచ్చు. రక్త ప్రసరణ తగ్గడం వల్ల ముఖం పాలిపోయినట్లు కనిపిస్తుంది. తల తిరుగుతున్నట్లు




అనిపించవచ్చు. శరీర ఉష్ణోగ్రత తగ్గడం వల్ల చేతులు, కాళ్ళు చల్లగా మారుతాయి. ఛాతీ నొప్పిగా అనిపిస్తుంది. గమనిక: ఈ సమాచారం అవగాహన కోసం ఇవ్వడం జరిగింది. మరింత సమాచారం కోసం నిపుణులను సంప్రదించాలి.

## టాటూలు అంటే ఇష్టమా..? వాటితో ఎంత ప్రమాదమే తెలిసి ఉండదు..!

హెల్త్ న్యూస్ ,ఏప్రిల్ 13 (క్రాంతిన్యూస్ ): ప్రస్తుతం టాటూలకు క్రేజ్ భారీగా ఉన్నది. ముఖ్యంగా యువత టాటూలు వేయించుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. మొన్నటి వరకు విదేశాల్లోనే ఎక్కువగా కనిపించిన ఈ టాటూ సంస్కృతి ఇప్పుడు భారత్‌లోనూ కనిపిస్తున్నది. అయితే స్టయిలిష్‌గా కనిపించేందుకు టాటూలు వేయించుకునేందుకు ఇష్టపడుతున్నారు. అయితే, ఈ టాటూలతో ఆరోగ్య





సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని పలు అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. టాటూలు వేయించుకోవడం.. ఆ తర్వాత వాటిని తొలగించడం రెండూ ఆరోగ్యానికి ప్రమాదమేనని చెబుతున్నాయి. స్వీడల్‌లో ఇటీవల నిర్వహించిన ఓ అధ్యయనంలో టాటూ వేయించుకోవడం, దాన్ని తొలగించడం వల్ల లింఫోమా ప్రమాదం పెరుగుతుందని శాస్త్రవేత్తల బృందం గుర్తించింది. లింఫోమా అనేది ఒక రకమైన చర్మం క్యాన్సర్. టాటూ వేయించుకోవడం వల్ల చర్మం ఇన్ఫెక్షన్, అలెర్జీ, మచ్చలు వంటి సమస్యలు సహా అనేక ప్రమాదాలుంటాయని ఆరోగ్య నిపుణులు పేర్కొన్నారు. లైసెన్స్ లేని చోట్ల టాటూలు వేయించుకున్న వ్యక్తుల గాయాలు చాలాకాలం పాటు నయం కాలేదని.. తీవ్రమైన ఇన్ఫెక్షన్ సైతం బారినపడ్డారని నివేదిక తెలిపింది.

టాటూలపై తొలుగుతున్న భ్రమలు..

నిపుణుల బృందం టాటూ వేయించుకున్న, తొలగించుకునేందుకు క్లినిక్‌లకు వెళ్తున్న వ్యక్తులపై అధ్యయనం చేసింది. ప్యూ రీసెర్చ్ ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం.. 25శాతం మంది ఇప్పుడు టాటూలు వేయించుకున్నందుకు పశ్చాత్తాపం వ్యక్తం చేస్తున్నారు. న్యాచురల్ లుక్‌పై మళ్లీ కోరిక పెరుగుతోందని.. యూఎస్, యూరప్‌లో ప్రస్తుతం చాలామంది టాటూలకు దూరంగా ఉంటున్నారు. టాటూలు తమ చర్మ సహజ సౌందర్యాన్ని ప్రభావితం చేస్తున్నాయని జనం విశ్వసిస్తున్నారని నివేదిక పేర్కొంది. అందుకే ఇప్పుడు ప్రజలు తమ టాటూలను తొలగించుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. వ్యక్తిగత ఆలోచనలతో పాటు మత విశ్వాసాలు, సామాజిక వాతావరణం టాటూలను తొలగించుకునేందుకు ప్రధాన కారణాలని తెలిపింది.

టాటూలు క్యాన్సర్‌కు కారణమవుతాయా?

టాటూలు, క్యాన్సర్ మధ్య ఉన్న సంబంధాన్ని అర్థం చేసుకోవడానికి పరిశోధకులు సంవత్సరాలుగా ప్రయత్నిస్తున్నారు. అయితే, ఇప్పటివరకు ఫలితాలు మిశ్రమంగా వచ్చాయి. చాలా అధ్యయనాలు టాటూ వేసుకోవడం వల్ల మాత్రమే చర్మ క్యాన్సర్ రాదని చెబుతుండగా.. టాటూ ఇంక్‌లో ప్రమాదాన్ని పెంచే పలు పదార్థాలు ఉండవచ్చని చెబుతున్నారు. కొన్ని టాటూ ఇంక్‌లలో 'అజో' అనే పదార్థం గుర్తించారు. టాటూ వేయించుకోవడానికి ఉపయోగించే ఇంక్‌లో దాదాపు 83 శాతం పాలీసైక్లిక్ ఆరోమాటిక్ హైడ్రోకార్బన్స్ అని పిలువబడే మూలకాలను కలిగి ఉండవచ్చని ఆస్ట్రేలియన్ ప్రభుత్వం 2016లో చేసిన నివేదిక గుర్తించింది. ఇవి క్యాన్సర్ కారకాలుగా తేల్చారు.

టాటూ ఇంక్ ప్రమాదకరం కావొచ్చు..!

అమెరికన్ మీడియా నివేదిక ప్రకారం.. గత కొన్ని సంవత్సరాలుగా టాటూ ఇంక్ వల్ల ప్రజలకు ఇన్ఫెక్షన్లు వస్తున్నాయని చాలా ఫిర్యాదులు వచ్చాయి. కొంతమంది తమకు ఇంక్ కారణంగా అలెర్జీ ఉన్నట్లుగా తెలిపారు. టాటూ ఇంక్‌లోరెండు ప్రధాన భాగాలుంటాయి. అవి పిగ్మెంట్, క్యారియర్ సొల్యూషన్. ఇంక్ రసాయన విశ్లేషన్‌లో కొన్ని ఇంక్‌లలో ఉత్పత్తి లేబుల్‌లో జాబితా చేయని ఇథనాల్ వంటి పదార్థాలు ఉన్నట్లుగా తేలింది. ఈ పిగ్మెంట్ ఆరోగ్యానిక హానికరం కాదని.. కానీ, బ్యాక్టీరియా, అతినీల లోహిత కిరణాల వంటి వాటిని నైట్రోజన్ ఆధారిత సమ్మేళనాలుగా మార్చగలిగే అవకాశం ఉందని.. ఫలితంగా చర్మ క్యాన్సర్ ప్రమాదం కలిగిస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు. అయితే, టాటూతో క్యాన్సర్ వస్తుందని ధ్రువీకరించిన నివేదికలు ఏమీ లేనప్పటికీ.. టాటూలు వేసేందుకు ఉపయోగించే ఇంక్ మాత్రం ప్రమాదకరమేనని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. కేవలం సర్టిఫైడ్ సెంటర్స్‌లో మాత్రమే టాటూలు వేసుకోవాలని.. ట్రైయినింగ్ లేని వ్యక్తులతో టాటూలు వేసుకుంటే సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



# పొట్టి క్రికెట్‌లో అరుదైన ఫీట్.. చరిత్ర సృష్టించిన భువీ



స్పోర్ట్స్ న్యూస్ ,ఏప్రిల్ 13 (క్రాంతిన్యూస్ ): పొట్టి క్రికెట్‌లో సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ అరుదైన ఫీట్ సాధించాడు. అత్యధిక టీ20 మ్యాచ్‌లు ఆడిన తొలి భారత బౌలర్‌గా రికార్డు నెలకొల్పాడు. ఐపీఎల్‌తో కలిపి ఈ వెటరన్ పేసర్ 300 టీ20లు ఆడాడు. తద్వారా టీమిండియా స్టార్ పేసర్లు, ఆల్‌రౌండర్లు అందరినీ దాటేసి ఈ మైలురాయికి చేరాడీ పేస్ గన్.  18వ ఎడిషన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ఆడుతున్న భువీ.. ఆదివారం రాజస్థాన్ రాయల్స్‌తో మ్యాచ్ సందర్భంగా ఈ ఘనతకు చేరువయ్యాడు. హార్దిక్ పాండ్యా రెండో స్థానంలో కొనసాగుతుండగా.. పేసర్ జస్ప్రీత్ బుమ్రా 234 మ్యాచులతో మూడో స్థానంలో ఉన్నాడు. ఇప్పటివరకూ 204 మ్యాచ్‌లు ఆడిన హర్షల్ పటేల్ నాలుగో స్థానంలో నిలిచాడు. 201 మ్యాచ్‌లు ఆడిన పేసర్ సందీప్ శర్మ ఐదో ప్లేస్ దక్కించుకున్నాడు.

దేశం తరఫున 87 టీ20లు

స్వింగ్‌తో అదరగొట్టే భువనేశ్వర్ మూడు ఫార్మాట్లలో జాతీయ జట్టుకు ఆడాడు. అయితే.. 2022లో అతడు చివరిసారిగా భారత జెర్సీ ధరించాడు. దేశం తరఫున 87 టీ20లు ఆడిన భువీ.. ఐపీఎల్‌లో కీలక పేసర్‌గా రాణిస్తున్నాడు. 2009లో ఆర్సీబీ ప్లేయర్‌గా ఐపీఎల్ అరంగేట్రం చేసిన ఈ స్పీడ్‌స్టర్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు విశేష సేవలందించాడు. పవర్ ప్లేలో వికెట్ పడగొట్టే ఇతడు.. ఇప్పటివరకూ 300 టీ20ల్లో 315 వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్ స్పెషలిస్ట్ బౌలర్‌గా పేరొందిన భువనేశ్వర్‌ను 2025 మెగా వేలంలో రూ.10.75 కోట్లకు కొన్నది ఆర్సీబీ. ఈ సారి 6 వికెట్లు తీసిన పేసర్.. జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. ఇదివరకే టీ20ల్లో 300 వికెట్లు తీసిన తొలి పేసర్‌గానూ భువనేశ్వర్ రికార్డు సాధించిన విషయం తెలిసిందే.

# మైదానంలో అంపైర్‌తో గొడవ.. నిషేధానికి గురైన యువ క్రికెటర్



స్పోర్ట్స్ న్యూస్ ,ఏప్రిల్ 13 (క్రాంతిన్యూస్ : ఆట ఏదైనా సరే మైదానంలో ప్రత్యర్థితో కవ్వింపులు, అంపైర్లతో వాగ్వాదాలు మామూలే. అయితే.. కొన్నిసార్లు గొడవలు శ్రుతిమించితే మాత్రం వేటు తప్పదు. క్రికెట్‌లో ఇలాంటి సంఘటలను ఇప్పటివరకూ చాలానే జరిగాయి. తాజాగా ఓ యువ క్రికెటర్ అంపైర్‌తో గొడవకు దిగినందుకు భారీమూల్యం చెల్లించుకున్నాడు. బంగ్లాదేశ్ యువ క్రికెటర్ తౌహిద్ హృదొయ్ ఒక మ్యాచ్ నిషేధానికి గురయ్యాడు. అసలేం జరిగిందటే..?

స్వదేశంలో జరుగుతున్న ఢాకా ప్రీమియర్ లీగ్‌లో తౌహిద్ హృదొయ్ 'మొహమ్మదన్ స్పోర్టింగ్ క్లబ్' జట్టుకు సారథిగా వ్యవహరిస్తున్నాడు. ఆదివారం అబహని లిమిటెట్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో అంపైర్ తన్వీర్ అహ్మద్ ఒక బ్యాటర్‌ను ఎల్బీగా ఔట్ ఇవ్వలేదు. దాంతో, హృదొయ్ అతడి నిర్ణయాన్ని వ్యతిరేకించాడు. స్క్వేర్ లెగ్‌లో ఉన్న అంపైర్‌తో ఈ విషయం గురించి మాట్లాడుతూ కోపంగా వేలెత్తి చూపించాడు. మైదానంలో అందరిముందు అంపైర్ పట్ల ఈ యువకెరటం తీరుతో ఆగ్రహించిన  మ్యాచ్ రెఫరీ.. ఈ విషయాన్ని డీపీఎల్ క్రమశిక్షణ కమిటీ దృష్టికి తీసుకెళ్లాడు. అంపైర్ మాటకు గౌరవం ఇవ్వకపోగా.. అతడితో వాదులాడినందుకు హృదోయ్‌పై ఒక మ్యాచ్ నిషేధం విధించింది కమిటీ. అంతేకాదు నాలుగు డీమెరిట్ పాయింట్లు కూడా కేటాయించింది.దాంతో, తర్వాతి మ్యాచ్‌కు ఈ యంగ్‌స్టర్ దూరం కానున్నాడు. కానీ, హృదయ్ మాత్రం ఇందులో తన తప్పేమీ లేదని వాపోతున్నాడు. 'ఒకవేళ నేను ఏదైనా తప్పు చేసి ఉంటే ధైర్యంగా అంగీకరిస్తాను. కానీ, అంపైర్ పొరపాటు చేయడమే కాకుండా అసలు తాను ఎలాంటి తప్పు చేయలేదని సమర్దించుకోవడం నిజంగా బాధాకరం' అని వెల్లడించాడీ యంగ్ ప్లేయర్.

# హాఫ్ సెంచరీలతో విరుచుకుపడ్డ సాల్ట్, కోహ్లీ.. రాజస్థాన్‌కు షాకిచ్చిన ఆర్సీబీ

స్పోర్ట్స్ న్యూస్ ,ఏప్రిల్ 13 (క్రాంతిన్యూస్ ):ఐపీఎల్ 18వ సీజన్‌లో సొంతగడ్డపై ఢిల్లీ క్యాపిటల్స్ చేతిలో చిత్తుగా ఓడిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు



పుంజుకుంది. బౌలింగ్, బ్యాటింగ్‌లో సత్తా చాటింది. జైపూర్ వేదికగా జరిగిన పోరులో రాజస్థాన్ రాయల్స్‌పై 9 వికెట్ల తేడాతో విజయ గర్జన చేసింది. ప్రత్యర్థి నిర్దేశించిన 174 పరుగుల ఛేదనలో ఓపెనర్లు ఫిలిప్ సాల్ట్(65) తనదైన స్టయిల్లో విధ్వంసక ఇన్నింగ్స్ ఆడాడు. విరాట్ కోహ్లీ(62 నాటౌట్) సైతం బౌండరీలతో చెలరేగాడు. సందీప్ శర్మ వేసిన 4వ ఓవర్లో కోహ్లీ గాల్లోకి లేపిన బంతిని అందుకున్న రియాన్ పరాగ్ ఒడిసిపట్టుకోలేక వదిలేశాడు. ఆ కాసేపటికే సాల్ట్ ఇచ్చిన రిటర్న్ క్యాచ్‌ను సందీప్ క్యాచ్‌ను జారవిడిచాడు. ఔటయ్యే ప్రమాదం తప్పించుకున్న ఈ ఇద్దరు ఆ తర్వాత మరింత వేగంగా ఆడారు. దాంతో, పవర్ ప్లేలో ఆర్సీబీ వికెట్ కోల్పోకుండా 65 రన్స్ చేసింది.

లైఫ్ లభించడంతో రెచ్చిపోయిన సాల్ట్.. సందీప్ వేసిన 6వ ఓవర్లో సిక్సర్ బాదాడు. 7వ ఓవర్లో బౌండరీతో అర్ధ శతకం సాధించిన సాల్ట్ ఆ తర్వాత మరింత స్పీడ్ పెంచాడు. అయితే.. కుమార్ కార్తికేయ బౌలింగ్‌లో పెద్ద షాట్ ఆడి యశస్వీ చేతికి చిక్కాడు. దాంతో, 92 వద్ద బెంగళూరు మొదటి వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన దేవ్‌దత్ పడిక్కల్(40 నాటౌట్) బౌండరీలతో చెలరేగాడు. సందీప్ వేసిన 18వ ఓవర్ మూడో బంతికి ఫోర్ కొట్టిన పడిక్కల్ జట్టుకు 9 వికెట్ల విజయాన్ని అందించాడు. నాలుగో విక్టరీతో బెంగళూరు జట్టు పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఎగబాకింది.

యశస్వీ పోరాటంతో..

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ రాయల్స్ ఇన్నింగ్స్ నిదానంగా మొదలైంది. పవర్ ప్లేలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు. దాంతో, రాజస్థాన్ ఓపెనర్లు సంజూ శాంసన్(15), యశస్వీ జైస్వాల్(75 47 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సర్లు)లు ధాటిగా ఆడలేకపోయారు. ఓవర్‌కు ఒక బౌండరీ చొప్పున సాధించగా.. 45 రన్స్ మాత్రమే వచ్చాయి. అయితే.. ఆ తర్వాత దూకుడు పెంచాలనుకున్న శాసన్‌ను కృనాల్ పాండ్యా వెనక్కి పంపాడు. అతడి బౌలింగ్‌లో వికెట్ కీపర్ జితేశ్ శర్మకు క్యాచ్ ఇచ్చి సంజూ ఔటవ్వడంతో తొలి వికెట్ 49 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఆ తర్వాత రియాన్ పరాగ్(30) సహకారంతో యశస్వీ దూకుడుగా ఆడాడు.

చతికిలపడుతున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జైపూర్‌లో అదరగొట్టింది. బౌలింగ్, బ్యాటింగ్‌లో విజృంభించిన బెంగళూరు 9 వికెట్ల తేడాతో రాజస్థాన్ రాయల్స్ పై జయభేరి మోగించింది. 174 పరుగుల ఛేదనలో ఓపెనర్ ఫిలిప్ సాల్ట్(65) విధ్వంసక అర్ధ శతకంతో మెరిశాడు. సాల్ట్ మెరుపులతో విజయానికి పునాది వేయగా.. ఆ తర్వాత విరాట్ కోహ్లీ(62 నాటౌట్) సాధికారిక ఇన్నింగ్స్ ఆడాడు. ఇంప్యాక్ట్ ప్లేయర్ దేవ్‌దత్ పడిక్కల్(40 నాటౌట్) సైతం దూకుడుగా ఆడాడు. రెండో వికెట్‌కు కోహ్లీతో అబేధ్యమైన 83 రన్స్ జోడించాడు. దాంతో, ఆర్సీబీ నాలుగో విజయం ఖాతాలో వేసుకుంది.

# డాట్ బాల్స్‌తో పచ్చదనం .. 1,098 మొక్కలు నాటిన కోల్‌కతా ఆటగాళ్లు



స్పోర్ట్స్ న్యూస్ ,ఏప్రిల్ 13 (క్రాంతిన్యూస్ ): ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో బీసీసీఐ ప్రవేశ పెట్టిన ఓ నిబంధన పచ్చదనం పెంచేందుకు ఎంతగానో దోహదపడుతోంది. ప్రతి డాట్ బాల్‌కు 18 మొక్కలు  నాటాలనే నియమాన్ని పెట్టింది. దాంతో, ప్రతి మ్యాచ్‌లో డాట్ బాల్స్‌ను లెక్కించి మరీ.. అందుకు సరిపడా మొక్కల్ని నాటుతున్నారు క్రికెటర్లు. తాజాగా కోల్‌కతా నైట్ రైడర్స్ ఆటగాళ్లు ఈ పచ్చదనం పండుగలో భాగమయ్యారు.  చెన్నై సూపర్ కింగ్స్‌పై భారీ విక్టరీ అనంతరం కోల్‌కతా ప్లేయర్లు ఉత్సాహంగా మొక్కలు నాటారు. ఆ ఫొటోలను కోల్‌కతా ఫ్రాంచైజీ తమ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. దానికి.. 61 డాట్ బాల్స్.. 1,098 మొక్కలు నాటాము అని క్యాప్షన్ జోడించింది కేకేఆర్ యాజమాన్యం. సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తి, మోయిన్ అలీ, హర్షిత్ రానా, వైభవ్ అరారా.. మొక్కలు నాటుతూ నవ్వులు చిందుస్తున్న ఫొటోలు నెట్టింట వైరలవుతున్నాయి.

10 ఓవర్లు మెయిడెన్: డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్ మళ్లీ గాడిలో పడింది. శుక్రవారం చెపాక్ స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్‌పై విజయంతో టాప్ -5లోకి దూసుకొచ్చింది. చెపాక్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో కోల్‌కతా బౌలర్లు ఏకంగా 61 డాట్ బాల్స్ వేశారు. అంటే.. దాదాపు 10 ఓవర్లు ఒక్క పరుగు కూడా ఇవ్వలేదు. తొలుత సీఎస్కేను 104కే కట్టడి చేసిన కోల్‌కతా స్వల్ప లక్ష్యాన్ని 10.1 ఓవర్లలోనే ఛేదించింది. ఇప్పటివరకూ ఆడినఆరు మ్యాచ్‌ల్లో కోల్‌కతా బౌలర్లు 243 డాట్ బాల్స్ వేయడం విశేషం. అయితే.. గుజరాత్ టైటన్స్ మాత్రం అతి తక్కువగా 197 డాట్ బాల్స్ నమోదు చేసింది.

# ఏడాదిలో 15 బ్రాండ్స్ వదులుకున్న సమంత..



సెల్ఫ్ లవ్, ఆరోగ్యం, ప్రశాంతతకు గత కొంతకాలంగా ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు నటి సమంత నచ్చిన చిత్రాల్లో యాక్ట్ చేస్తూ తన అభిరుచులకు అనుగుణంగా ఆమె జీవిస్తున్నారు. వ్యక్తిగత సంరక్షణ, మహిళా సాధికారిత వంటి అంశాలను ఉద్దేశించి తరచూ ఇన్‌స్టా వేదికగా సందేశాలు ఇస్తున్నారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. మానసిక ఆరోగ్యం, వాణిజ్య ప్రకటనలు వంటి అంశాలపై ఆమె చర్చించారు. ఇందులో భాగంగా ఇటీవల తాను ఎన్నో బ్రాండ్స్ వదులుకున్నట్లు చెప్పారు. రూ. కోట్లు వస్తున్నప్పటికీ వాటిని పక్కన పెట్టడానికి ఒక బలమైన కారణం ఉందన్నారు.

“20 ఏళ్ల వయసులో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టా. అప్పట్లో సక్సెస్‌కు నిర్వచనం చాలా విభిన్నంగా ఉండేది. మనం ఎన్ని ప్రాజెక్ట్‌లు చేశాం, ఎన్ని బ్రాండ్స్‌కు ప్రకటనకర్తగా ఉన్నామనే దానిపైనే విజయాన్ని నిర్ణయించేవారు. ఆ సమయంలో ఎన్నో మల్టీనేషనల్ బ్రాండ్స్‌కు నేను బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించా. అది నాకెంతో ఆనందాన్ని ఇచ్చింది. కానీ, ఇప్పుడు ఎన్నో విషయాలు నేర్చుకున్నా. ఉత్పత్తులను ప్రమోట్ చేసేటప్పుడు ఎంతో బాధ్యతగా వ్యవహరించాలని తెలుసుకున్నా. ఒకప్పుడు ఇష్టం వచ్చిన బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా ఉన్నందుకు నాకు నేనే క్షమాపణ చెబుతున్నా. కోట్లలో డబ్బు ఇస్తానని వచ్చినప్పటికీ గడిచిన ఏడాదిలోనే సుమారు 15 బ్రాండ్స్ వదులుకున్నా. ఇప్పటికీ నా వద్దకు ఎన్నో ఉత్పత్తులకు సంబంధించిన వాణిజ్య ప్రకటనల ఆఫర్స్ వస్తుంటాయి. కాకపోతే వాటిని నేను వెంటనే అంగీకరించను. ఆయా ఉత్పత్తులను మొదట నాకు తెలిసిన ముగ్గురు వైద్యులతో పరిశీలించి.. అవి సమాజానికి ఎలాంటి హాని చేయవని నిర్ణయించుకున్నాకే వాటిని చేస్తున్నా” అని సమంత వివరించారు.

# 'అడాల్‌సెన్స్'.. అదొక పీడకల: యువ నటుడు

ప్రపంచవ్యాప్తంగా విశేష ఆదరణ సొంతం చేసుకున్న రీసెంట్ బ్రిటీష్ డ్రామా 'అడాల్‌సెన్స్' . నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రసారమవుతోన్న ఈ మినీ సిరీస్‌ను ఉద్దేశించి ఇందులో ప్రధాన పాత్ర పోషించిన నటుడు ఓవెన్ కూపర్ స్పందించాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అతడు ఈ సిరీస్ వల్ల సోషల్‌మీడియాకు సంబంధించిన ఎన్నో విషయాలు తనకు తెలిశాయన్నాడు. మన చుట్టూ ఉండే సమాజంలో జరుగుతోన్న కథలనే తమ సిరీస్‌లో చూపించామని చెప్పాడు. అయితే, తమ సిరీస్‌కు ఎంతో ఆదరణ లభించినప్పటికీ తాను మాత్రం ఇంకా దీనిని చూడలేదన్నాడు.



“ఇప్పటివరకూ నేను మా సిరీస్‌ను చూడలేదు. దానిని చూడాలని కూడా అనుకోవడం లేదు. ఇటీవల మా సిరీస్ మేకర్స్‌లో ఒకరైన జాక్ థోర్న్‌తో మాట్లాడా. సోషల్‌మీడియా వల్ల జరిగే అనర్థాల గురించి స్కూల్ పిల్లలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా పలు పాఠశాలల్లో దీనిని ప్రదర్శించనున్నామని అన్నారు. నిజం చెప్పాలంటే అది ఒక పీడకల. సోషల్‌మీడియా గురించి నాకు పెద్దగా అవగాహన లేదు. దీని వల్ల ఇటువంటి అనర్థాలు కూడా జరుగుతాయని ఇందులో నటించాకే అర్థమైంది. సిరీస్‌లో చూపించినట్లు ఇంటర్నెట్ వల్ల సమస్యల ఎదుర్కొంటున్న వారు ప్రపంచవ్యాప్తంగా ఉన్నారు. ఇది నిజం. మేము ఏమాత్రం కల్పిత కథలు అల్లలేదు” అని కూపర్ తెలిపాడు.

# నేడు హిట్ 3 ట్రైలర్ లాంచ్ వెన్యూ, టైం ఫిక్స్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ నాని బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి హిట్ ఫ్రాంఛైజీ హిట్ 3 శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన హిట్ ఫ్రాంఛైజీలో వస్తోంది. తాజాగా మేకర్స్ ట్రైలర్ లాంఛ్ అప్‌డేట్ అందించారు. ఈ మూవీ ట్రైలర్‌ను వైజాగ్‌లో లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు.

నేడు సంగం థియేటర్‌లో ఉదయం 10: 30 గంటలకు ట్రైలర్‌ను లాంచ్ చేయనున్నారు. ఈవెంట్‌కు హాజరు కాలేని వారి కోసం ట్రైలర్‌ను 11:07 గంటలకు ఆన్‌లైన్‌లో కూడా విడుదల చేయనున్నారు. ఇప్పటివరకు విడుదల చేసిన రషెస్ సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. ట్రైలర్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి. హిట్ 3 కోసం అర్జున్ సర్కార్ డ్యూటీలో చేరిపోయాడు.. అంటూ మేకర్స్ ఇప్పటికే నాని పాత్రపై స్నీక్ పీక్ అందిస్తూ షేర్ చేసిన గ్లింప్స్ నెట్టింట హల్ చల్ చేస్తోంది.



హిట్ 3 2025 మే 1న ప్రపంచవ్యాప్తంగా సినిమా థియేటర్లలోకి సందడి చేయనుంది. నాని హోం బ్యానర్ వాల్‌పోస్టర్ సినిమా, యునానిమస్ ప్రొడక్షన్స్ పై ప్రశాంతి త్రిపురనేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే హిట్ ఆఫీసర్ అర్జున్ సర్కార్‌గా నాని సిగార్ తాగుతూ, రక్తపు చేతులతో కారు నడుపుతూ, మరోవైపు గొడ్డలితో స్టైలిష్‌గా కనిపిస్తూ సినిమాపై హైప్ క్రియేట్ చేస్తున్నాడు. ఈ మూవీకి మిక్కీ జె మేయర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# విక్రమ్ కుమారుడితో అనుపమ డేటింగ్..?

నటి అనుపమ పరమేశ్వరన్ యువ నటుడు ధ్రువ్ విక్రమ్ ప్రేమలో పడినట్లు వార్తలు వస్తున్నాయి. వీరిద్దరికి సంబంధించిన ఓ ప్రైవేట్ ఫొటో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. ఇందులో వీరిద్దరూ ముద్దు పెట్టుకుంటూ కనిపించారు. దీంతో వీరు డేటింగ్‌లో ఉన్నారని స్థానిక పత్రికల్లో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. మరోవైపు, వీరిద్దరూ 'బైసన్' సినిమాలో నటిస్తున్నారు. మారి సెల్వరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో ధ్రువ్ కబడ్డీ ప్లేయర్‌గా కనిపించనున్నారు. ఇందులో అనుపమ ఆయన ప్రియురాలి పాత్రలో నటిస్తోంది. ప్రస్తుతం వైరల్‌గా మారిన ఫొటో ఆ సినిమాకు సంబంధించినదే అయి ఉంటుందని కొంతమంది నెటిజన్లు అంటున్నారు.



# శివశక్తి అనేది ఓ పెద్ద బాధ్యత: తమన్నా

శివశక్తిగా తమన్నా నటించిన సినిమా 'ఓదెల 2'. 'ఓదెల రైల్వేస్టేషన్'కు సీక్వెల్‌గా దర్శకుడు అశోక్ తేజ తెరకెక్కించారు. ఈ మూవీ ఈ నెల 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్రబృందం వేములవాడ రాజన్న సన్నిధిలో ఉండే శివశక్తి మహిళలతో ఇంటర్వ్యూ నిర్వహించింది. ఓ మహిళ అడిగిన ప్రశ్నకు తమన్నా శివశక్తి అనేది ఓ పెద్ద బాధ్యత అని సమాధానం చెప్పారు.



Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com